RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 164 | గురువారం , 02 జనవరి 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## నార్త్ సిటీకి మెట్రో

- పొడిగింపునకు సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్
- ఉత్తర ప్రాంతవాసులకు కొత్త సంవత్సర కానుక
- ప్యారడైజ్-మేడ్చల్, జేబీఎస్-శామీర్‌పేట.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్
- మూడు నెలల్లో డీపీఆర్..
- హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి సీఎం రేవంత్ ఆదేశం
- ఫలించిన మేడ్చల్ మెట్రో సాధన సమితి పోరాటం
- ముఖ్యమంత్రి ప్రకటనపై హర్షం



హైదరాబాద్ నగర ఉత్తర ప్రాంత వాసులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నూతన సంవత్సర కానుక ఇచ్చారు. నార్త్‌సిటీకి త్వరలో మెట్రో రైలు సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు (23 కిలోమీటర్లు), జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు (22 కిలోమీటర్లు) మెట్రోరైలును పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎన్ రెడ్డితో సమావేశమైన సీఎం.. ఈ మేరకు రెండు కారిడార్లకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఆయా కారిడార్లకు సంబంధించిన డీపీఆర్‌ను మూడు నెలల్లోగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే మెట్రో రెండో దశ విస్తరణకు నిర్ణయించిన ప్రభుత్వం.. పార్ట్-ఎ కింద ఆరు కారిడార్లను చేపట్టాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. తాజాగా నార్త్ సిటీకి సంబంధించి రెండు కారిడార్లను పార్ట్-బి కింద చేపట్టనుంది.

వీటికి సంబంధించిన డీపీఆర్‌లను రూపొందించి కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని సీఎం సూచించారు. కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా ప్రాజెక్టును రూపొందించాలని సీఎం సూచించడంతో స్థానికులు సంతోషపడుతున్నారు.

## ఆర్ఆర్ఆర్‌లో.. 1200 కోట్ల స్కాం

- దోచుకునేందుకు మంత్రి స్కెచ్: కేటీఆర్
- 1.38 లక్షల కోట్ల అప్పుల్లో ఢిల్లీకి కప్పంగా వెళ్తున్నదెంత? ఆర్ఆర్ ట్యాక్స్ ఎంత?
- బడా కాంట్రాక్టర్ల వద్ద కూడా వసూళ్లు
- ఖాజాగూడ చెరువు పరిధిలోని నాలుగు ఎకరాల భూమిపై కాంగ్రెస్ నేతల కన్ను
- అందుకే హడావుడిగా హైడ్రాతో దాడి
- సీఎంను ప్రజలు ఘోరంగా ఛీత్కరిస్తున్నరు
- ఫార్ములా ఈ-కార్ రేసు.. ఓ లొట్టపీసు కేసు
- ఎమ్మెల్యేల ఫిరాయింపులపై సుప్రీంకు వెళ్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**14.50 లక్షల కోట్ల అప్పుల్ని బ్యాంకులు రైటాఫ్ చేసినప్పుడు లేని సెల్ఫ్ డిక్లరేషన్ రైతులకు మాత్రం ఎందుకు? బ్యాంకులను ముంచేటోళ్లకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదుకానీ, అందరికీ అన్నం పెట్టే రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్నా?**



రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టులో భారీ కుంభకోణం జరగబోతున్నదని, రూ. 12 వేల కోట్లు దోచుకొనేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్కెచ్ వేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. 'మళ్లీ అధికారంలోకి వస్తమో రామో.. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలె అన్నట్టు కాంగ్రెస్ నేతలు అందినకాడికి దండుకోవాలనుకుంటున్నరు' అని కేటీఆర్ విమర్శించారు. ఖాజాగూడ చెరువు పరిధిలోని నాలుగు ఎకరాల భూమిపై కాంగ్రెస్ నేతల కన్ను పడిందని, అందుకే హడావుడిగా హైడ్రాతో పేదల ఇండ్లపై దాడులు చేయించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏడాది పాలనలోనే రూ.1.38 లక్షల కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ సర్కారు.. ఢిల్లీకి కప్పం కింద ఎంత చెల్లించిందని నిలదీశారు.


## నేను మారాను.. మీరూ మారండి!



- ఇకపై పార్టీ నేతలకు ఎక్కువ సమయమిస్తా..
- అందరి రిపోర్టు కార్డు నా దగ్గరుంది
- నా గురించి మీరనుకున్నట్టే.. మీ గురించి
- కింది స్థాయి నేతలు అనుకుంటారు
- పని చేయని వారిని ఉపేక్షించేది లేదు
- స్థానిక ఎన్నికల్లో క్లీన్‌స్వీప చేయనున్నాం!
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, కార్పొరేషన్
- చైర్మన్లు 4 స్తంభాల్లా నిలబడి పనిచేయాలి
- పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డోళ్లకే టికెట్లు
- కుదరని చోట నామినేటెడ్ పోస్టుల్లో..
- కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

'నేను మారాను.. మీరూ మారాలి'అంటూ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇకపై పార్టీ నాయకులకు ఎక్కువ సమయం కేటాయిస్తానని అన్నారు. నిరుటితో పోలిస్తే కొత్త ఏడాది తనలో మార్పు వచ్చిందన్నారు గత ఏడాదికి భిన్నంగా తాను బుధవారం ఉదయం నుంచి మంత్రులకు, ఇతర నేతలకు ఫోన్లు చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ వస్తున్నానని వెల్లడించారు. పార్టీ ఎమ్మెల్యేలూ కిందిస్థాయి నాయకులకు ఫోన్లు చేసి శుభాకాంక్షలు తెలపాలని, వారి యోగక్షేమాలు ఆరా తీయాలని సూచించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని గుర్తుచేస్తూ... పార్టీ ఎమ్మెల్యేలు సహా ప్రజాప్రతినిధులందరి పనితీరుకు సంబంధించి రిపోర్టు కార్డు తన దగ్గర ఉందని, ఎవరు ఏ మేరకు పనిచేస్తున్నారు.. ఎవరిని గుర్తించి ఏ బాధ్యతలు అప్పగించాలన్నది తనకు తెలుసునన్నారు.

## యూపీలో దారుణం.. ఐదుగురు మహిళల హత్య



ఉత్తర ప్రదేశ్: న్యూ ఇయర్ వేళ ఉత్తర ప్రదేశ్ లో దారుణం జరిగింది. లక్నో లోని ఓ హోటల్ లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మహిళలు హత్యకు (%వీబతీఎవతీ%) గురయ్యారు. కుటుంబ కలహాల కారణంగా అర్షద్ అనే వ్యక్తి తన తల్లి, నలుగురు సోదరీమణులను హత్య చేశాడు. మంగళవారం రాత్రి అర్షద్ తన కుటుంబంతో ఆగ్రా నుంచి లక్నోకు వెళ్లాడు. అక్కడ శరంజీత్ హోటల్‌లో ఓ గదిని తీసుకుని వారంతా అక్కడే ఉన్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరగడంతో అర్షద్ ఈ దారుణానికి పాల్పడ్డాడు.

## 926 కోట్లు తాగేసిండ్రు!

- నాలుగురోజుల్లో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు
- 30వ తేదీన అధికంగా రూ.402 కోట్ల లిక్కర్ సేల్స్
- ఒక్క డిసెంబర్ నెలలోనే రూ.4,000 కోట్ల అమ్మకాలు



నూతన సంవత్సరారంభం సందర్భంగా రాష్ట్రంలో జరిగిన మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి కిక్కెక్కించాయి. వందల కోట్లల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. డిసెంబర్ నెలాఖరున 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల్లోనే ప్రజలు ఏకంగా రూ.926 కోట్ల విలువైన మద్యం తాగేశారు. ఈ మేరకు డిసెంబర్ నెల మద్యం అమ్మకాల వివరాలను బుధవారం తెలంగాణ ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ వివరాల ప్రకారం ఒక్క డిసెంబర్ నెలలోనే సుమారు రూ.4 వేల కోట్ల విలువైన మద్యం అమ్ముడు పోయిందని తేలింది. ఈ నెల చివరి రోజుల్లో 31న రూ.282 కోట్లు, 30న రూ.402 కోట్లు, 29న రూ.51 కోట్లు, 28న రూ.191 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. నూతన సంవత్సరం వేడుకల పేరిట అర్ధరాత్రిదాకా మద్యం దుకాణాలకు అనుమతులిచ్చి మందుబాబుల నుంచి భారీగా ఆర్జించినట్టు తేలింది. మద్యం అమ్మకాల ద్వారా భారీగా వచ్చిన ఆదాయాన్ని రైతు భరోసాకు ఉపయోగించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

## అన్నంపెట్టే రైతుకే షరతులా?

- భరోసాకు కోత పెట్టేందుకు రేవంత్ కుట్ర
- సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తేనే రైతు భరోసానట!
- రైతుల్ని నేరస్తులుగా చూడటం దారుణం
- దళిత, గిరిజన, బీసీలకు భరోసా ఎగ్గొడ్తరా?
- పసుపు,చెరుకు, పత్తికి పెట్టుబడి ఒక్కసారేనా?
- వ్యవసాయ కూలీలకు 12 వేలు ఎగ్గొట్టే కుట్ర
- పదకొండు సార్లు రైతుబంధు ఇచ్చినకేసీఆర్
- 858 కోట్ల ఈజీఎస్ ఫండ్స్ విడుదల చేయాలి
- 23% పెరిగిన క్రైమ్‌రేట్, ఎల్లోజోన్‌లో రాష్ట్రం
- పోలీసుల హెల్త్ కార్డులపై శ్వేతపత్రం ఇవ్వాలి
- సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం

రైతుబంధును విజయవంతంగా ఎగ్గొట్టిన రేవంత్‌రెడ్డి తాజాగా రైతుభరోసాకు కోతలు పెట్టేందుకు రాత్రింబవళ్లు కుస్తీలు పడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు.



# ఆర్ఆర్ఆర్‌లో.. 1200 కోట్ల స్కాం

కాంగ్రెస్ నేతలు బడా కాంట్రాక్టర్ల నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసి ఢిల్లీకి డబ్బులు పంపిస్తున్నారని విమర్శించారు. తెలంగాణభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ తనను తప్పుడు కేసులో ఇరికించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆరుసార్లు ప్రయత్నించారని, ఇప్పుడు ఈ కార్ రేస్ అని మరో ప్రయత్నం చేశారని చెప్పారు. ఫార్ములా ఈ-కార్ రేస్‌లో పైసా అవినీతి జరగలేదని.. ఇదో లొట్టపీసు కేసు అని వ్యాఖ్యానించారు.

ఖాజాగూడలో కూడా పేదల ఆస్తులపై కాంగ్రెస్ నాయకులు కన్నేశారు. పెద్దలకు ఇచ్చేందుకు అకడ నాలుగు ఎకరాల భూములను గుంజుకొని పేదలను తరిమేశారు. ఇండ్లను బలవంతంగా కూలగొట్టారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమంటే? హైకోర్టు, సుప్రీంకోర్టు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా రేవంత్‌రెడ్డి సర్కారుకు బుద్ధి రావడం లేదు.

-కేటీఆర్

**అవినీతే లేదు.. కేసు ఎక్కడిది?**

సీఎం రేవంత్‌రెడ్డి ఈ రేసును రద్దు చేయడం వల్ల రాష్ట్రానికి రూ.600 కోట్ల నష్టం జరిగిందని కేటీఆర్ విమర్శించారు. 'ఏసీబీ కేసులో అస్సలు పస లేదు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు. పైసా అవినీతి లేదు. అవినీతే లేనప్పుడు.. కేసు ఎకడిది? ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు. ఈ కేసు నిలవదు కాబట్టి ఈడీ కేసు కూడా ఉండదు. జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదు. రేసు కావాలని నేను నిర్ణయం తీసుకున్న.. వద్దనేది రేవంత్ నిర్ణయం. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదు. నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్‌రెడ్డి.. ఒక ముఖ్యమంత్రి అని పెట్టడం లేదా? నాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉన్నది. ఫార్ములా ఈ కేసులో హైకోర్టులో ఏం తీర్పు వస్తుందో చూ ద్దాం. 7న ఈడీ విచారణకు హాజరుపై మా లాయర్లు నిర్ణయిస్తారు' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పులతడకగా ఉన్నదని, సంబంధంలేని అన్ని అంశాలను అందులో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇరికించారని విమర్శించారు. కెమెరాల ముందు డబ్బుతో అడ్డంగా దొరికిన రేవంత్‌రెడ్డి తనపై తప్పుడు కేసులు పెడుతున్నారని నిప్పులుచెరిగారు. 'నేను ఏ తప్పూ చేయలేదు కాబట్టే ధైర్యంగా మాట్లాడుతున్న.. వాస్తవాలు ప్రజలు చూస్తున్నరు' అని స్పష్టంచేశారు.

**రైతులకు సెల్ఫ్‌డిక్లరేషన్ ఎందుకు?**

రైతు భరోసాలో కోత పెట్టేందుకు రేవంత్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. గతంలో ఎకడా లేని విధంగా పంట పొలాల సాగు అంశంలో సెల్ఫ్ డిక్లరేషన్ అంశాన్ని రైతులపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. 14.50 లక్షల కోట్ల అప్పును బ్యాంకులు రైటాఫ్ చేసినప్పుడు లేని సెల్ఫ్ డిక్లరేషన్ రైతుల విషయానికి వచ్చేసరికి ఎందుకని నిలదీశారు. బ్యాంకులను ముంచేటోళ్లకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదుకాని, అందరికీ అన్నం పెట్టే రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు? అని ప్రశ్నించారు. రైతు భరోసాను ప్రభుత్వం నామమాత్రంగా అమలుచేయాలని చూస్తున్నదని, ఉద్యోగులు, పాన్‌కార్డ్ ఉన్నవాళ్లకు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. రైతు భరోసాతో రేవంత్ సరార్‌పై ప్ర జల్లో తిరుగుబాటు రాబోతున్నదని చెప్పారు.

దీపం ఉన్నప్పుడే ఇల్లు చకబెట్టుకొనే పనిలో కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలున్నరు. ఒక్కో మంత్రి ఒకో అవినీతి దుకాణం తెరిచింన్రు. ఉప ముఖ్యమంత్రి నుంచి మొదలుకొని కోమటిరెడ్డి దాకా ప్రతి ఒకరూ డబ్బులు సంపాదించే పనిలో పడ్డరు. మంత్రులు ఎంతదోచుకుంటున్నరో అధికారులను అడిగితే తెలుస్తుంది.

-కేటీఆర్

**సుప్రీంకోర్టుతో తిట్లుపడ్డ ఏకైక సీఎం**

కాంగ్రెస్ సర్కార్‌కు పేదలు కనిపించడం లేదని, కేవలం పెద్దల కోసమే పనిచేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. సుప్రీంకోర్టు నుంచి తిట్లు పడ్డ ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఎద్దేవాచేశారు. చివరికి కోర్టుకు క్షమాపణ చెప్పారని గుర్తుచేశారు. ఖాజాగూడలో పేదల ఆస్తులపై కాంగ్రెస్ నాయకులు కన్నేశారని నాలుగు ఎకరాల భూములు గుంజుకొని పేదలను అక్కడి నుంచి వెళ్లగొట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారడం, ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టుకు వెళ్తామని చెప్పారు. తమకు అనుకూలంగా తీర్పు వచ్చి, ఈ సంవత్సరం ఉప ఎన్నికలు రావచ్చని, వస్తాయనే నమ్మకం తనకు ఉన్నదని తెలిపారు.

**కాంగ్రెస్ పాలనకు మైనస్ మారులే**

కాంగ్రెస్ ఏడాది పాలనకు ప్రజల నుంచి, తమ పార్టీ నుంచి ఇచ్చేది మైనస్ మారులేనని కేటీఆర్ దెప్పిపొడిచారు. 'తెలంగాణ ప్రజలు ఒకరు కూడా ఈ ప్రభుత్వం బాగున్నదని చెప్తున్నరా? ఒకరైనా ఈ సీఎం గురించి మం చిగ మాట్లాడుతున్నరా? సమాజంలో ఎవరిని తట్టినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఘోరంగా తిడుతున్నారు' అని ఎద్దేవాచేశారు. 'ఎన్నికల సమయంలో అప్పు చేయకపోవడమే మేము చేయబోయే అభివృద్ధి అన్న రేవంత్, ఇప్పుడు ఏడాదిలోనే రూ.1.38 లక్షల కోట్ల అప్పు ఎందుకు చేశారో చెప్పాలి. ఢిల్లీ కాంగ్రెస్‌కు ఎంత డబ్బు పోతున్నదో వెల్లడించాలి. ఆర్ఆర్ ట్యాక్స్ రూపంలో ఢిల్లీ పెద్దలకు ముడుపులు ఎంతెంత వెళ్తున్నాయో చెప్పాలి' అని నిలదీశారు.

**ఎమ్మెల్సీ అభ్యర్థిపై నిర్ణయం తీసుకోలే**

గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిపై నిర్ణయం తీసుకోలేదని, పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ తరఫున అభ్యర్థులను పెట్టి ఉద్యమ సమయంలో తామే కొత్త సంప్రదాయం తెచ్చామని కేటీఆర్ చెప్పారు. 'ప్రతిపక్ష పార్టీ పాత్రను మేము చాలా స్పష్టంగా నిర్వహిస్తున్నం. మేము ప్రభుత్వ అన్యాయాలను, అక్రమాలను ఎదిరిస్తున్నం. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు నెరవేర్చేవరకు ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటం' అని తేల్చిచెప్పారు. ఈ ఏడాది మొదటి హాఫ్‌లో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహిస్తామని, ఎప్పుడు, ఎక్కడ జరుపాలనేది పార్టీ నిర్ణయిస్తుందని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సైతం ఉంటుందని పేర్కొన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామని వెల్లడించారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు అక్టోబర్ దాకా సమయమున్నదని తెలిపారు. 60 లక్షల భారత రాష్ట్ర సమితి కార్యకర్తల అభీష్టం మేరకు మరోసారి పార్టీ అధినేత కేసీఆర్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకుంటామని, అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నది. రేవంత్‌రెడ్డి తప్పుడు కేసులు పెట్టిస్తున్నరు. ఫామ్‌హౌస్ అన్నరు! డ్రగ్స్ కేసు అన్నరు! ఫోన్ ట్యాపింగ్ అన్నరు! లగచర్ల అన్నరు! ఇంకేదో అన్నరు.. ఇప్పుడు ఈ-కార్ రేసు అంటున్నరు! నాపై ఇది ఆరో ప్రయత్నం. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు. అందుకే నాపై కేసులు పెడుతున్నరు. రేవంత్‌రెడ్డికే కాదు.. ఆయన తాతముత్తాతలకు కూడా భయపడేదిలేదు.

-కేటీఆర్

**42 శాతం రిజర్వేషన్లు ఎగొట్టే కుట్ర**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తంచేశారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన రేవంత్‌రెడ్డి సర్కారుకు లేదని చెప్పా రు. అందుకే ప్రణాళికబద్ధంగా కుట్రకు తెర లేపిందని విమర్శించారు. కుట్రలో భాగంగానే శాసనసభలో చేసిన స్థానిక సంస్థల చట్ట సవరణలో బీసీలకు మరింత రిజర్వేషన్లు కల్పించేందుకు సుప్రీంకోర్టు కేసు ప్రస్తావన, ఆర్ఆర్ఆర్ టెస్ట్, ప్రత్యేక బీసీ కమిషన్ సిఫార్సుల నివేదిక వంటి కారణాలను ప్రస్తావించిందని వెల్లడించారు. ఇవన్నీ అడ్డుపెట్టుకొని ఎవరిరో ఒకరితో కేసు వేయించి స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.

# యూపీలో దారుణం.. ఐదుగురు మహిళల హత్య

మృతుల్లో 9 ఏళ్ల చిన్నారి కూడా ఉంది. హెూటల్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హెూటల్‌కు చేరుకున్న పోలీసులు నిందితుడు అర్షద్‌ను అదుపులోకి తీసుకుని.. హత్యకు గల కారణాలపై విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టిస్తోంది. ఈ ఘటన ఠాణాక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కుటుంబంలో కలహాల కారణంగానే ఈ హత్యలు జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

ఈరోజు ఉదయం హెూటల్ సిబ్బంది గదిలోకి వెళ్లి చూడగా చెల్లాచెదురుగా పడి ఉన్న ఐదుగురి మృతదేహాలను చూసి షాక్ అయ్యారు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆ సమయంలో నిందితుడు కూడా గదిలోనే ఉన్నాడు. హుటాహుటిన హెూటల్‌కు చేరుకున్న పోలీసులు నిందితుడు అర్షద్‌ను అరెస్ట్ చేశారు. మృతుల్లో అర్షద్ తల్లి అస్మాతో పాటు నలుగురు సోదరీమణులు ఆలియా (9 సంవత్సరాలు), అల్షియా (19), రహ్మీన్ (18), అక్సా (16) ఉన్నారు. కాగా, అర్షద్ తండ్రి ప్రస్తుతం ఘటనా స్థలం నుంచి పరారీలో ఉన్నాడు. ఈ హత్యలో అతడి ప్రమేయం కూడా ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అర్షద్ తండ్రి ఆచూకీ కోసం పోలీసు బృందం ముమ్మరంగా గాలిస్తోంది.

కాగా నిందితుడు అర్షద్ (24) తన కుటుంబ సభ్యులను తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. లక్నో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలానికి ఫోరెన్సిక్ బృందాన్ని పిలిపించి ఆధారాలు సేకరించారు. పూర్తి విచారణ చేపట్టిన తరువాత మీడియాకు వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. అయితే హెూటల్ గదిలోకి వెళ్లిన తరువాత కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణ జరిగిందా.. అంతకుముందే వీరి మధ్య విబేధాలు ఉన్నాయా.. ఎందుకోసం హత్య చేశాడు.. ఆస్తి తగాదాలు ఏమైనా ఉన్నాయా.. అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# అన్నంపెట్టే రైతుకే షరతులా?

రైతుభరోసా కోసం దరఖాస్తులు పెట్టుకోవాలని చెప్పడమంటే రైతులను అవమానించడమేనని, అందరికీ అన్నం పెట్టే రైతులకు షరతులు పెడ్తరా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి మూడుసార్లు రైతుబంధు ఎందుకు ఇవ్వరని గతంలో అడిగిన రేవంత్‌కు ఇప్పుడు మతిమరుపు వచ్చినట్టున్నదని, ప్రతిపక్షంలో నాలుకకు నరం లేనట్టే మాట్లాడిన రేవంత్, ఇప్పుడు మాట మారుస్తున్నారని ఎద్దేవాచేశారు. 11 విడతల్లో రూ.73 వేల కోట్ల రైతుబంధును అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి దరఖాస్తు లేకుండా ఇచ్చిందని గుర్తుచేశారు. తమ చుట్టూ రైతులు తిరగాలని ఈ ప్రభుత్వం చూస్తున్నదని, రైతులను మళ్లీ పైరవీకారుల చుట్టూ తిరిగించేలా చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. సంగారెడ్డి జిల్లాలో హరీశ్ బుధవారం పర్యటించారు. న్యాల్‌కల్ మండలం రేజింతల్ సిద్ధివినాయక ఆలయ జాతర వేడుకలు, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. సదాశివపేటలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్య ప్ప పడిపూజకు హాజరయ్యారు. అనంతరం సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.

**భరోసాలో కోతలకు కుట్ర**

ఒక్కసారి రైతుభరోసా ఇచ్చేందుకు కూడా రేవంత్ అపసోపాలు పడుతున్నారని హరీశ్ ఎద్దేవాచేశారు. భరోసాపై 4న క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని చెప్తూనే షరతులు విధించి పరిమిత సంఖ్యలో రైతులకు వర్తింపజేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని చూస్తుండటం దారుణమని, బడా పారిశ్రామికవేత్తలు, కంపెనీల వేలకోట్ల అప్పు ను రైటాఫ్ చేస్తున్న సర్కార్, రైతుల వద్దకు వచ్చేసరికి షరతులు పెట్టడం ఏమిటని నిలదీశారు. రైతులకు బేడీలు వేసి అవమానించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుభరోసా విషయంలో రైతులను నేరస్తులుగా చూడటం దా రుణమని నిప్పులుచెరిగారు. రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పడమంటే తిరిగి రైతులు కాంగ్రెస్ నాయకుల చుట్టూ, పైరవీకారుల చుట్టూ తిప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**ఒక్కసారికే ఇస్తమంటే కుదరదు..**

'పదెకరాలు ఉంటే రైతుభరోసా ఇవ్వం.. ఒకే పంటకు ఇస్తం.. సాగుభూమి ఉంటేనే ఇ స్తం.. అని ప్రభుత్వం లీకులు ఇవ్వటం విడ్డూరంగా ఉన్నది. ఏడునెలలు సాగు చేసే పత్తి, పసుపు, అల్లం, చెరుకు, కంది రైతులకు ఒక్కసారికే రైతుభరోసా ఇస్తమంటే కుదరదు' అని హరీశ్ హెచ్చరించారు. ఆదిలాబాద్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి జిల్లాలో ఎక్కువగా పత్తి సాగవుతుందని, 50 లక్షల ఎకరాల్లో పత్తిసాగు చేసే దళిత, గిరిజన, బీసీ రైతులకు భరోసా ఒక్కసారికే ఇస్తామనడమంటే వారి పొట్టగొట్టడమేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కేసీఆర్ రైతుబంధును విజయవంతంగా అమలు చేశారని, రైతు గౌరవాన్ని కేసీఆర్ పెంచితే వారిని కాంగ్రె స్ అడుక్కునేలా చేస్తున్నదని ఫైర్ అయ్యారు. వరంగల్ డిక్లరేషన్‌లో పేర్కొన్నవిధంగా రైతులకు, పండ్లతోటలు సా గు చేసే రైతులందరికీ ఏడాదికి రూ.15 వేల రైతుభరోసా ఇవ్వాలన్నారు. పత్తి, కంది, హార్టికల్చర్ రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదని, రైతుభరోసా అందరికీ వర్తింపజేయకుంటే రైతులోకం తిరగబడుతుందని, తర్వాత పర్యవసానాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

**వ్యవసాయ కూలీల వడపోత**

వ్యవసాయకూలీలకు ఇస్తామన్న రూ.12 వేలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టేందుకు కుట్రలు పన్నుతున్నదని హరీశ్ విమర్శించారు. ఇందులోనూ లబ్ధిదారులను వడపోసేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రం లో 1.04 కోట్ల మంది వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. 'వడపోతలు, పరీక్షలతో కూలీలను అవమానిస్తరా? కూలీలకు వెలకడ్తరా? ఇదేం పద్ధతి?' అని నిలదీశారు.

**క్రైమ్‌లో తెలంగాణ ఎల్లోజోన్**

కేసీఆర్ పాలనలో పదేండ్ల పాటు క్రైమ్ రేటులో గ్రీన్‌జోన్‌లో ఉన్న తెలంగాణ, రేవంత్ ఏడాది పాలనలోనే ఎల్లోజోన్‌లోకి వెళ్లిందని హరీశ్ మండిపడ్డారు. త్వరలోనే రెడ్‌జోన్‌లోకి వెళ్లే ప్రమాదం కూడా ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. దక్షిణాదిరాష్ట్రాల్లో తెలంగాణ ఒక్కటే ఎల్లోజోన్‌లో ఉన్నదని చెప్పారు. నా డు క్రైమ్ డిటెక్షన్‌లో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు బీహార్ కంటే వెనకబడిందని వాపోయారు. రాష్ట్రంలో క్రైమ్‌రేటు గతేడాది కంటే 23 శాతం పెరిగినట్టు చెప్పారు. లైంగికదాడల కేసులు 29 శాతం, దళితులు, గిరిజనుల మీద లైంగికదాడుల ఘటనలు 12 శాతం పెరిగినట్టు తెలిపారు. కేసీఆర్ హయాం లో తెలంగాణలో క్రైమ్ డిటెక్షన్ ఎక్కువగా ఉండటంతో కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర పోలీసులు ఇక్కడికి వచ్చి అధ్యయనం చేసేవారని గుర్తుచేశారు. దేశానికి గర్వకారణంగా నిలిచిన తెలంగాణ పోలీసులను రేవంత్‌రెడ్డి ప్రభు త్వం రాజకీయ కక్ష సాధింపులకు వినియోగించుకుంటున్నదని విమర్శించారు.

# 926 కోట్లు తాగేసింద్రు!

**ప్రత్యేక అనుమతులతో 56.46 లక్షల ఆదాయం**

నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక అనుమతుల ద్వారా ఎక్సైజ్ శాఖకు ఈ ఏడాది భారీ ఆదాయం సమకూరింది. 31న మొత్తం 287 ఈవెంట్లకు అనుమతులు ఇచ్చారు. వీటి ద్వారా రూ.56.46 లక్షల ఆదాయం సమకూరిందని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే 243 అనుమతులు ఇచ్చినట్టు పేర్కొన్నారు. మిగతా జిల్లాల్లో 44 పర్మిషన్లు ఇచ్చినట్టు వెల్లడించారు. ఈవెంట్ అనుమతుల్లో రూ.2.50 లక్షలతో ఒకటి, రూ.లక్షతో మూడు, రూ.50 వేలతో 7 అనుమతులు ఇచ్చినట్టు చెప్పారు. నిరుడు డిసెంబర్ 31న 224 అనుమతులు ఇవ్వగా రూ.44.76 లక్షల ఆదాయం వచ్చినట్టు తెలిపారు.

## సాగర్ ఎడమ కాలువలో పడి ఇద్దరు గల్లంతు



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ గూడ మండలం ఐలాపురం దగ్గర సాగర్ ఎడమ కాల్వలో పడి ఇద్దరి యువకులు గల్లంతు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 15 మంది యువకులు ఎడమకాలువలో ఈత కొట్టడానికి వచ్చి ఈత కొడుతుండగా ఇద్దరు యువకులు గల్లంతయ్యారు అన్నారు. యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులో పనిచేసే బిహార్ రాష్ట్రానికి చెందిన యువకులుగా గుర్తింపు. దర్యాప్తు చేస్తున్న రూరల్ పోలీసులు.

# సంపాదకీయం

## అందరికీ ఆహారం ఒక బృహత్తర లక్ష్యం

జీవులకు గాలి నీరు తరువాత ఆహారం మూడవ ప్రాధమిక అవసరం . ఆహారం లేకుంటే జీవమే లేదు . అందుకే ఆకలితో ఉన్నవాడికి ముందు అన్నంపెట్టు అ తర్వాతే వేదం చెప్పు అని ఆహారం ప్రాముఖ్యత గురించి ప్రముఖ భారతీయ తత్వవేత్త స్వామివివేకానంద సెలవిచ్చారు. నేడు ఆహారలేమి, ఆకలి విపత్తు, పోషకాహారలోపం అనేవి ప్రపంచదేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన ఆహార సమస్యలు. ప్రపంచ వ్యాప్తంగా 82 కోట్లమంది ప్రజలు ఆకలితో బాధ పడుతున్నారని, 190 కోట్ల మందికి సురక్షితమైన పోషకాహారం అందుబాటులో లేదని , ఐదు ఏండ్ల లోపు పిల్లల మరణాలలో 45 శాతం పిల్లలు పోషకాహరలోపంతో మరణిస్తున్నారని తాజా గణాంకాలు తెలియజేస్తున్నాయి.

మనదేశంలో కల్తీ ఆహారం కారణంగా ప్రతి ఏటా 10కోట్ల మంది ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారని, అందులో 70 వేల మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల పేర్కొంది. రాబోయే రోజుల్లో ఆహారోత్పత్తి కంటే జనాభా పెరుగుదల అధికంగా ఉండే అవకాశం ఉంది. ప్రపంచసుస్థిరాభివృద్ధిలక్ష్యాలలోఆహారం రెండవది. అందరికిఆహారం (ఫుడ్ ఫర్ ఆల్ )అందించాలనే కృషిలో భాగంగా ఐక్యరాజ్యసమితి ఆహార-వ్యవసాయసంస్థ వ్యవస్థాపక దినం 1945 అక్టోబర్16న ప్రతి ఏటా ప్రపంచ ఆహార దినోత్సవంగా జరుపాలని యూఎన్ఓ సభ్యదేశాలు నిర్ణయించాయి. తొలిసారి 1981 సంవత్సరంలో ఆహార దినోత్సవాన్ని నిర్వహించుకున్నాము. '2023లో నీరే జీవం నీరే ఆహారం : ఎవ్వరిని వదిలిపెట్టొద్దు' అనే ఇతివృత్తంతో జరుపుకున్నాము.ఆందోళనకరంగా ఆహారసమస్య : సోమాలియా, ఇథియోపియా నైజీరియా, దక్షిణ సుడాన్ , యెమెన్ లాంటి దేశాలలో సుమారు 10 లక్షల ప్రజలు విపత్తు స్థాయి ఆకలిని ఎదుర్కొంటున్నారని హంగర్ హాట్ స్పాట్ రిపోర్ట్ -2022 పేర్కొంది. 2050 నాటికి ప్రపంచ జనాభా సుమారు 1000 కోట్లకు పెరుగనున్నదని శాస్త్రజ్ఞుల అంచనా. కనుక పెరుగుచున్న జనాభాకు సరిపడా ఆహారదినుసులు అందించలేక ప్రపంచం అతిసమీపకాలంలో తీవ్రమైన ఆహారసంక్షోభాన్ని చవిచూడనున్నది . దీని ఫలితంగా ఏర్పడే ఆకలి సంక్షోభ పరిస్థితికి సంఘర్షణలు వాతావరణ మార్పు కోవిడ్-19 , కొనుగోలు శక్తి తగ్గడం అను నాలుగు అంశాలు ప్రధానకారణాలుగా ఉంటాయని వరల్ ఫుడ్ ప్రోగ్రామ్ తన తాజా నివేదికలో విశ్లేషించింది. ప్రకృతి వనరులను వాడుకొంటున్న తీరును ఆహార పద్దతులను తక్షణం మార్చుకోవాలని లేదంటే మరో 25 ఏండ్లలో ఆహార సంక్షోభంతో ఆకలి విపత్తు తప్పదని డెన్మార్క్ కు చెందిన ద వరల్డ్ కౌంట్స్ సంస్థ తన రిపోర్ట్‌లో తెలిపింది. పెరుగుతున్న జనాభా రోజుకు రెండు పూటల కడుపు నిండా తినాలంటే గతంతో పోలిస్తే 70% ఎక్కువ పంటలు పండించాల్సి ఉంటుందని ప్రముఖ అమెరికన్ సోషియో బయాలజిస్ట్ డాక్టర్ ఎడ్వర్డ్ విల్సన్ అభిప్రాయపడ్డాడు. మన దేశం మొత్తం జనాభా 142 కోట్లలో సుమారు 19 కోట్లమంది ఆకలిని ఎదుర్కొంటున్నారని 43 శాతం పిల్ల లు పోషకాహారలోపంతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. సుమారు 13 కోట్ల మంది పేదరికం నుం డి తప్పించుకున్నారని, అయితే అందులో సుమారు 9 కోట్లకు పైగా ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం కోసం కష్టపడుతున్నారని భారత థింక్ ట్యాంక్ నీతిఅయోగ్ తెలిపింది. వేల్తుంగర్ హిల్ఫ్ ( జర్మని ) మరియు కన్సర్న్ వరల్ వైడ్ ( ఇర్లాండ్ ) సంస్థలు సంయుక్తంగా విడుదల చేసిన 18 వ గ్లోబల్ హంగర్ ఇండెక్స్ -2023 ప్రకారం ఆకలి కేటగిరిలో 125 దేశాలలో భారత్ 111వ స్థానానికి పరిమితమైంది. అయితే ఈ నివేదిక మనదేశ వాస్తవ ఆకలి పరిస్థితులకు విభిన్నంగా ఉన్న తప్పుడు కొలతగా కేంద్రప్రభుత్వం పేర్కొంది. అదే 19వ గ్లోబల్ హంగర్ ఇండెక్స్ -2024 రిపోర్ట్ ప్రకారం 127 దేశాలలో మనదేశం 105వ స్థానంలో ఉంది. అయితే గతంతో పోలిస్తే ప్రస్తుతం మనదేశం ఆకలినివారణ చర్యలలో చాల ముందున్నదని చెప్పవచ్చును. మనదేశంలో గత కొన్నేళ్లుగా ఋతుపవనాలు సహకరించటం వల్ల మన దేశంలో ఆహారదినుసుల ఉత్ప త్తి రికార్డు స్థాయిలో పెరిగింది . 2021-22 లో 316 మిలియన్ టన్నుల ఉత్పత్తి అంచనాలను అధిగమించింది. అలాగే నూనె గింజలు ఉద్యానవన ఉత్పత్తులు కూడా పెరిగాయి. ప్రజలందరికీ ఆహారభద్రత కల్పించటానికి భారత ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టం -2013 ను తెచ్చింది . ఆహార లభ్యత ఆహార అందుబాటు ఆహార వినియోగం ఆహార స్థిరత్వం అనే నాలుగు అంశాలు ఈ చట్టంలోని ముఖ్యఅంశాలు . దేశ జనాభాలో మూడింట రెండు వంతుల మందిని ఈ చట్టం పరిధిలోకి తీసుకవచ్చింది. అందుకనుగుణంగా మన రాష్ట్రంలోనూ తెలంగాణ ఫుడ్ సెక్యూరిటీ రూల్స్ -2017 రూపొందించి తెలంగాణ స్టేట్ ఫుడ్ కమిషన్ ను ఏర్పాటు చేసి రాష్ట్ర జనాభాలో 75% గ్రామీణ జనాభాను 50% పట్టణ జనాభాను ఈ కమిషన్ పరిధిలోకి తెచ్చింది. అయితే కేవలం ఆహారలభ్యత ఒక్కటే ఆకలిలేదని చెప్పడానికి ప్రాతిపదిక కాదని ఆ లభిస్తున్న ఆహారంలో తగు పోషకాలు ఉండాలన్న యూఎన్ఓ నిర్దేశాలను పాటించవలసిన అవసరం ఉంది . భారతీయుల ఆహారపు అలవాట్లు అత్యంత ఉత్తమమైనవని , ప్రపంచదేశాలు భారత్ ను అనుసరిస్తే 2050 నాటికీ పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని మన ఆహారవియోగం తీరు గురించి తాజాగా వరల్ వైల్ లైఫ్ ఫండ్ లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ -2024 అభిప్రాయపడటం గమనార్హం . అందరికి ఆహారం కోసం : 2030 నాటికీ అందరికి ఆహారం అందించి శూన్యపుటాకలి లక్ష్యసాధనకు భవిష్యత్తు దాన్యాలతో కూడిన దేశాలదే తప్ప తుపాకులతో కాదు అన్న ప్రఖ్యాత భారత వ్యవసాయ శాస్త్రవేత్త వరల్ ఫుడ్ ప్రైజ్ విజేత భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఏంఎస్ స్వామినాధన్ పరిశోధనల స్ఫూర్తిగా ప్రపంచ దేశాలన్నీకృషి చేయాలి .

ఆహారాన్ని యుద్ధఆయుధంగా ఉపయోగించే ప్రయత్నాలలో చోదకశక్తిగా పనిచేసినందుకు గాను వరల్ ఫుడ్ ప్రోగ్రాం సంస్థకు 2020 నోబెల్ శాంతి బహుమతి వరించడం విశేషం . ప్రజలందరికీ పోషకాహారాన్ని అందించడానికి వీలుగా వాతావరణ సవాళ్లను ఎదుర్కొనే సుస్థిర వ్యవసాయ ఆహార వ్యవస్థలు సేంద్రీయ వ్యవసాయం బయో టెక్నాలజీ మరియు లోకలైజ్డ్ డేటా ఆధారిత వ్యవసాయం, బహుళ అంతస్తుల వ్యవసాయ విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి. రైతులకు వాతావరణ స్టేషన్లు మట్టి సెన్సార్ల ద్వార తేమ , పంట పెరుగుదల , తెగుళ్ళు తదితర విషయాలతో కూడిన డేటాఅనలిటిక్స్ పరిజ్ఞానాన్ని అందించాలి. కృత్రిమ మేధ, మెషిన్ లర్నింగ్, రిమోట్ సెన్సింగ్ , డ్రోన్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతికతలను ఉపయోగించే అగ్రిటెక్ స్టార్టప్‌లకు సాయం అందించే డిజిటల్ అగ్రికల్చరల్ మిష న్ సేవలను విస్తరించాలి. నీటికొరత తట్టుకోగల వ్యాధి నిరోధక జన్యుసంకలన పర్యావరణహిత అధిక దిగుబడినిచ్చే పంటలసాగును ప్రోత్సహించాలి. గ్రామీణాభివృద్దిలో పెట్టుబడులను పెంచి ఆహారసబ్సిడీ, మధ్యాహ్న భోజనం వంటి సామజిక భద్రతా వలయాలను విస్తరించాలి. అత్యంత ఆకలి దేశాలకు ధనిక దేశాలు ఆహారపదార్థాలను, ఆగ్రో టెక్నాలజీని ఉచితంగా అందించాలి .

ప్రజలు తమ ఆహార పద్దతులను అలవాట్లను ప్రవర్తనలను మార్చుకొని చిరుధాన్యాలు, సముద్రపు అల్గే నుండి తయారైన ఆహారం, చేపలు, పోర్టిఫైడ్ ఆహార దినుసులను , క్లీన్ మీట్, సోయాచిక్కుళ్ళు మొదలగు సాంప్రదాయేతరఆహారాన్ని విరివిగా వాడాలని , ఆహారవృధాను అరికట్టాలని ఆహారనిపుణులు సూచిస్తున్నారు. మొదటి ప్రపంచ ఆహార శిఖరాగ్ర సమావేశం రోమ్ డిక్లరేషన్-1996 లో పేర్కొన్న విధంగా ప్రజలందరికి అన్ని కాలాల్లో తగినంత సురక్షితమైన ఆరోగ్యకరమైన సరసమైన నాణ్యమైన పోషకాహారంను అందుబాటులో ఉంచడం కోసం అందరికి ఆహారం అనే బృహత్తర లక్ష్యసాధనకై అందరం పాటుపడాలి .

# ప్రతిష్టాత్మకం.. భారతరత్న

భారతరత్న పురస్కారం భారతదేశంలో పౌరులకు అందే అత్యుత్తమ పురస్కారం. పురస్కారం కళ, సాహిత్య, విజ్ఞాన, క్రీడా రంగాలలో అత్యుత్తమ కృషికి ప్రదానం చేస్తారు. భారతరత్న పురస్కారం అత్యున్నత స్థాయిలో ప్రదర్శించిన కృషికి/చేసిన సేవకు గుర్తింపుగా ఎటువంటి జాతి, వృత్తి, స్థాయి, లింగ బేధాలను పాటించకుండా ప్రదానం చేయబడుతుంది. పురస్కారానికి ఎంపిక చేయాల్సిన జాబితాను ప్రధానమంత్రి రాష్ట్రపతికి సిఫారసు చేయవలసి ఉంటుంది. ఇది జనవరి 2, 1954లో భారతదేశ మొదటి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ చేత పారంభింప బడింది. 1954, జనవరి 2వ తేదీన రెండు పౌర పురస్కారాలను ప్రారంభిస్తున్నట్లు భారత రాష్ట్రపతి యొక్క కార్యదర్శి కార్యాలయం నుండి ఒక ప్రకటన జారీ అయ్యింది. వాటిలో మొదటిది అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న కాగా రెండవది దానికన్నా తక్కువ స్థాయి గల మూడంచెల పద్మవిభూషణ్ పురస్కారం. పద్మవిభూషణ్ పురస్కారం ప్రథమ, ద్వితీయ, తృతీయ వర్గాలుగా విభజించారు. 1955, జనవరి 15న పద్మవిభూషణ్ పురస్కారాన్ని పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అనే మూడు వేర్వేరు పురస్కారాలుగా పునర్వర్గీకరించారు. భారతరత్న పురస్కారం ప్రకటించినట్లు ఎన్ని ప్రకటనలు వెలువడినా, కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వారు ప్రచురించే గెజిట్లో అధికారికంగా ప్రకటించిన తర్వాతనే ఈ పురస్కారం అధికారికంగా లభించినట్లు భావిస్తారు. పురస్కార గ్రహీతలకు రాష్ట్రపతి తన సంతకంతో కూడిన ఒక "సనదు (పట్టా), ఒక పతకం ప్రదానం చేస్తాడు. 1954 నిర్దేశాలు ప్రకారం 1 3/8 ఇంచుల (35 మిల్లీ మీటర్ల) వ్యాసార్థం కలిగిన వృత్తాకార బంగారు పతకాన్ని ఈ పురస్కార సమయంలో బహూకరిస్తారు. పతకం ముఖ భాగంలో సూర్యుని బొమ్మ ఉండి, కింది భాగంలో వెండితో "భారత రత్న" అని దేవనాగరి లిపిలో రాసి ఉంటుంది. వెనకవైపు మధ్యభాగంలో ప్లాటినం లోహంలో భారత చిహ్నం, కింది భాగంలో వెండితో భారత జాతీయ నినాదం "సత్యమేవ జయతే" అని రాసి ఉంటుంది. ఏడాది తరువాత దీని రూపాన్ని మార్చారు. అప్పుడు మార్చిన దానినే ఇప్పటికీ వాడుతున్నారు. ఇప్పటి మోడల్ ప్రకారం రావి ఆకు ఆకారంలో ఉండి 2 5/16 ఇంచులు (59 మి.మీ.) పొడవు, 1 7/8 ఇంచుల (48 మి.మీ.) వెడల్పు షఅని 1/ %8 ఇంచుల (మి.మీ.) మందం కలిగి ఉండి ప్లాటినం చట్రం కలిగి ఉంటుంది. పతకం ముందు భాగంలో మధ్యలో సూర్యుని బొమ్మ చిత్రీకరించబడి ఉంటుంది. ప్లాటినం లోహంతో తయారు చేసిన ఈ బొమ్మ 5/8 ఇంచుల (16 మి.మీ.) వ్యాసార్థం కలిగి ఉ ండి, సూర్యుని కేంద్ర బిందువు నుంచి 5/6 ఇంచులు (21 మి.మీ.) నుంచి 1/2 దాకా (13 మి.మీ.) కిరణాలు విస్తరించి ఉంటాయి. ముందుభాగంలో భారతరత్న అన్న పదాలు, వెనుక వైపు భారత జాతీయ చిహ్నం, నినాదం సత్యమేవ జయతే 1954 డిజైన్ లోనే ఉంచేశారు. మెడలో వేయడానికి వీలుగా 2 ఇంచ్ వెడల్పు, 51 ఎం.ఎం. గల తెలుపు రిబ్బన్ ను పతకానికి కడతారు. 1957లో, వెండి పూత మార్చి ఎండిన కాంస్యం వాడటం ప్రారంభించారు. భారత రత్న పతకాలను కలకత్తాలోని అలిపోర్ ప్రభుత్వ ముద్రణశాలలో ముద్రిస్తారు. పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ, పరమ వీర చక్ర, వంటి పౌర, సైనిక పురస్కారలకు ఇచ్చే పతకాలు కూడా ఇక్కడే ముద్రిస్తుంటారు. ఈ పురస్కారం క్రింద ఎలాంటి నగదు మంజూరు చేయరు. భారత రాజ్యాంగం యొక్క ఆర్టికల్ 18 (1) ప్రకారం ఈ పురస్కార గ్రహీతలెవ్వరూ తమ పేరు ముందు, వెనుక భారతరత్న అని పేర్కొనరాదు. భారతరత్న పొందిన పౌరులకు 7వ స్థాయి గౌరవం లభిస్తుంది (మొదటిది ఆరు - రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నర్లు, మాజీ రాష్ట్రపతులు, ఉపప్రధాన మంత్రి, ముఖ్య న్యాయాధీశులు). కానీ ఈ గౌరవం వలన ఎలాంటి అధికారాలు లేదా పేరు ముందు ప్రత్యేక బిరుదులూ రావు. సాధారణంగా భారతరత్న పురస్కార ప్రదాన సభ రాష్ట్రపతి భవన్, ఢిల్లీలో జరుగుతుంది. 1954 నాటి నిబంధనల ప్రకారం ఈ పురస్కారం కళలు, సాహిత్యం, విజ్ఞానం, ప్రజాసేవ రంగాలలో కృషి చేసినవారికి ఇచ్చేవారు. 2011, డిసెంబరులో ఈ నిబంధనలను మార్చి "మానవజాతి పాటుపడే ఈ రంగానికైనా" అనే పదాన్ని చేర్చారు. 1954 నాటి నిబంధనలు మరణానంతరం ఈ పురస్కారం ప్రకటించడాన్ని అనుమతించేవి కావు.

కానీ 1955 జనవరిలో ఈ నిబంధనను సడలించారు. భారతరత్న పురస్కారం కేవలం భారతీయులకే ప్రదానం చేయాలన్న నిబంధన ఏమీ లేదు. ఈ పురస్కారాన్ని భారత పౌరసత్వం స్వీకరించిన మదర్ థెరీసాకు 1980లో, మరో ఇద్దరు విదేశీయులు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాను 1987లో, నెల్సన్ మండేలాకు 1990లో ప్రదానం చేశారు. ఈ పురస్కారం రెండుసార్లు రద్దు చేయబడింది. మొదటి సారి మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా గద్దెనెక్కిన తర్వాత 1977, జూలై 13వ తేదీన అన్ని పౌరపురస్కారాలను రద్దుచేశారు. తరువాత ఈ పురస్కారాలు 1980, జనవరి 25న ఇందిరాగాంధీ ప్రధాన మంత్రి అయిన తర్వాత పునురుద్ధరించబడ్డాయి 1992లో ఈ పురస్కారాల "రాజ్యాంగ సాధికారత"ను సవాలు చేస్తూ కేరళ, మధ్యప్రదేశ్ హైకోర్టులలో రెండు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు కావడంతో ఈ పురస్కారాలను రెండవసారి రద్దు చేశారు. ఈ వ్యాజ్యాలకు ముగింపు పలుకుతూ 1995 డిసెంబరులో సుప్రీం కోర్టు ఈ పురస్కారాలను మళ్ళీ పునరుద్ధరించింది. లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కు తన 40వ యేట ఈ పురస్కారం లభించింది. ఈ పురస్కారం లభించినవారిలో ఇతనే అతి పిన్నవయస్కుడు, మొట్టమొదటి క్రీడాకారుడు. కానీ 1958, ఏప్రిల్ 18వ తేదీన బొంబాయిలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ధొండొ కేశవ కర్వేకు అతని 100వ జన్మదినం సందర్భంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఆయన జీవించి ఉండగా ఈ పురస్కారం అందుకున్నవారిలో అతి పెద్ద వయస్కుడు. 1966లో లాల్ బహదూర్ శాస్త్రి మొట్టమొదటి సారి మరణానంతరం ఈ పురస్కారాన్ని పొందాడు. ఈ పురస్కారానికి ప్రతిపాదనలు చేసే పద్ధతి లేనప్పటికీ, ప్రధానమంత్రి మాత్రమే రాష్ట్రపతికి ఏడాదికి గరిష్ఠంగా ముగ్గురిని మాత్రం సిఫారసు చేయవచ్చు. కానీ 1999లో ఈ పురస్కారాన్ని నలుగురు వ్యక్తులకు ప్రదానం చేశారు. భారత రత్న పొందిన వారిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ 1954, చక్రవర్తుల రాజగోపాలాచారి 1954, డా.సి.వి. రామన్ 1954, డా. భగవాన్ దాస్ 1955, డా. మోక్షగుండం విశ్వేశ్వరయ్య 1955, జవహర్ లాల్ నెహ్రూ 1955, గోవింద్ వల్లభ్ పంత్ 957, ధొండొ కేశవ కార్వే 1958, డా. బీ.సీ.రాయ్ 1961, పురుషోత్తమ దాస్ టాండన్ 1961, రాజేంద్ర ప్రసాద్ 1962, డా. జాకీర్ హుస్సేన్ 1963, పాండురంగ వామన్ కానే, 1963, లాల్ బహదూర్ శాస్త్రి (మరణానంతరం) 1966, ఇందిరాగాంధీ 1971, వీ.వీ.గిరి 1975, కే. కామరాజు (మరణానంతరం) 1976, మదర్ థెరీసా 1980, ఆచార్య వినోబా భావే (మరణానంతరం)1983, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ 1987, యం.జి.రామచంద్రన్ (మరణానంతరం)1988, బి.ఆర్. అంబేద్కర్ (మరణానంతరం)1990, నెల్సన్ మండేలా 1990, రాజీవ్ గాంధీ (మరణానంతరం) 1991, సర్దార్ వల్లభాయి పటేల్, (మరణానంతరం) 1991, మొరార్జీ దేశాయి 1991, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ (మరణానంతరం) 1992, జే.ఆర్.డీ. టాటా (1904-1993) 1992, సత్యజిత్ రే 1992, సుభాష్ చంద్ర బోస్ (తరువాత ఉపసంహరించబడినది) 1992 ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ 1997 గుర్జారీలాల్ నందా 1997, అరుణా అసఫ్ అలీ (మరణానంతరం) 1997, ఎం.ఎస్. సుబ్బలక్ష్మి 1998. సి.సుబ్రమణ్యం 1998, జయప్రకాశ్ నారాయణ్ 1998, రవి శంకర్ 1999, అమర్త్య సేన్ 1999, గోపీనాథ్ బొర్దొలాయి 1999, లతా మంగేష్కర్ 2001, బిస్మిల్లా ఖాన్ 2001, భీమ్ సేన్ జోషి 2008, సచిన్ టెండూల్కర్ 2014, సి. ఎన్. ఆర్. రావు 2014, మదన్ మోహన్ మాలవ్య 2015, అటల్ బిహారీ వాజపేయి 2015, ప్రణబ్ ముఖర్జీ 2019, నానాజీ దేశముఖ్ 2019, హజారిక 2019 తదితరులు ఉన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం బత్తిని

బత్తిని మొగిలయ్య గౌడ్ ఓరు గల్లుకు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు. రజాకార్లను ఎదిరించి పోరాడి అమరుడైన వీరుడు. బత్తిని మొగిలయ్య గౌడ్ వరంగల్ తూర్పు కోట నివాసి. తల్లిదండ్రులు బత్తిని చెన్నమ్మ, మల్లయ్యలు, అన్న బత్తిని రామస్వామి గౌడ్... చెన్నమ్మ, మల్లయ్య దంపతుల ఐదవ సంతానంగా ఆ కాలపు దీరుడిగా ఖిల్లా ఓరుగల్లులో పాఠాలు నేర్చుకున్నాడు. మొగి లయ్య కోట బడిలో 4వ తరగతి వరకు చదివాడు. బత్తిని మొగి లయ్య గౌడ్, బత్తిని రామస్వామి గౌడ్ లిద్దరు ఆర్యసమాజ్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారు. అన్న రామస్వామి, భూపతి కృష్ణమూర్తి, ఇతర కాంగ్రెస్ వాదులతో కలిసి కాంగ్రెస్, ఆర్య సమాజ్ సమావేశాలకు వెళ్లేవాడు, అన్నదమ్ములు అన్ని విషయాలలో తోడుగా ఉంటూ, గౌడ కుల వృత్తి అయిన తాళ్లు ఎక్కుతూ వ్యవ సాయం చేసేవారు. గౌడ్‌ల పరిస్థితి చాల దుర్భరంగా ఉండే నాటి పరిస్థితులలో, నిజాం ప్రభువు కల్లు మీద, తాడిచెట్ల మీద పన్నులు వసూలు చేయడాన్ని, పన్నులు కట్టని గౌడులకు విధించే శిక్షలను ఆయన జీర్ణించుకునే వాడు కాదు. నిజాం పోలీసులన్నా, రజాకార్లన్నా ఆయనకు తీవ్ర వ్యతి రేకత ఉండేది.స్వతంత్ర అభిలాషను విస్తృత పరిచే దిశగా పన్నెండవ జాతీ యాంధ్ర మహాసభలు 1946లో వరంగల్ లోని మడికొండలో జరిగాయి. రహస్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు జాతీయ జెండా ఎగుర వేయాలనేది సభల ఉద్దేశం. నిజాం రాష్ట్రంలో త్రివర్ణ పతాకావిష్కరణ అధికారికంగా నిషేధించ బడింది. జెండా ఎత్తడం అంటే దెబ్బలకు, జైలుశిక్షకు, మరణానికి వెరవ కుండా చేసే సాహసోపేత కార్య క్రమమే. వరంగల్ కోటలో దేశభక్తి ప్రేరితులు అయిన యువకులు బత్తిని రామస్వామి గౌడ్, బత్తిని మొగిలయ్య గౌడ్, సంగరబోయిన కనకయ్య, సంగరబోయిన మల్లయ్య, నరిమెట్ల రామస్వామి, వడ్లకొండ ముత్తయ్య, పోశాల కనుకయ్య, ఆరెల్లి బుచ్చయ్య తదితరులు జెండా వందన కార్య క్రమాలను కోట ప్రజల సమక్షంలో నిర్వహించే వారు. స్టేట్ కాంగ్రెస్, కార్యకర్తలందరికి రహస్యంగా నైనా జెండా ఎగుర వేయాలనే ఆదేశా లిచ్చింది. స్టేట్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం వరంగల్ లోని చైతన్యం కలిగిన యువకులు, కాంగ్రెస్ నాయకులు, ఆర్యసమాజ్ కార్యకర్తలు వరంగల్ కోటలో జెండా ఎగుర వేసే వారు. 11 ఆగస్టు 1946 ఆదివారం రోజు ఉదయం7.30 గంటలకు వరంగల్ తూర్పు కోటలో జెండా ఎగుర వేయడానికి వరంగల్, హన్మకొండ నుండి వచ్చి, కాంగ్రెస్ నాయకులు యం.యస్. రాజలింగం, టి.హయగ్రీవాచారి, భూపతి కృష్ణమూర్తి, మదూరి రాజలింగం, బత్తిని సోదరులు కలిసి కార్య క్రమాన్ని నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హయగ్రీవాచారి జెండాను ఎగురవేయగా, త్రివర్ణ పతాకం వందనం చేసి పిల్లలు పెద్ద లంతా జై కొట్టారు. అప్పుడే సుమారు రెండు వందల మంది రజాకార్లు, వారి అనుయాయులు మారణా యుధాలతో ఖాసీం షరీఫ్ అనే రజాకార్ నాయకుని అధ్వ ర్యంలో, జెండా ఎత్తిన నాయకు లను చంపడానికి నిజాం అనుకూల నినాదాలను చేస్తూ జెండా ఎత్తిన ప్రాంతానికి చేరుకున్నారు. ఎగిరిన జెండాను చూసి, కోపం కట్టలు తెంచుకున్న రజాకార్లు, జెండాను దించి తొక్కి, తగలబెట్టి, అంతా కలిసి బత్తిని రామస్వామి గౌడ్ ఇంటి వైపు అరుస్తూ, తిడుతూ వెళ్ళారు. జెండా ఎత్తిన ప్రధాన నాయకులైన హయగ్రీవ చారి, భూపతి కృష్ణమూర్తి, పంచాయతి హవల్దారు కె.సమ్మయ్య, వెంకట్రాం నర్సయ్య, యం.యస్.రాజలింగం వీరందరూ బత్తిని రామస్వామి ఇంట్లో కూడి, భవిష్యత్తు జెండా వందన కాంగ్రెస్ కార్యక్రమాల గురించి చర్చించు కుంటున్నారు. ఆ ఇంటి చుట్టూ మోహరించిన రజాకార్లు ఇంట్లోకి వెళ్ళి వాళ్లను చంపే ప్రయత్నం చేసారు. లోపల ఉన్న భూపతి కృష్ణమూర్తి కాంపౌం డ్ కు గొళ్లెం పెట్టగా, రజాకార్లు రాళ్ళతో ఇంట్లోని వాళ్ళ మీద దాడి చేశారు. తలుపులు బద్దలు కొట్టి, జెండా ఎత్తిన నాయకులందరిని చంపాలని చూసారు. జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న మొగిలయ్య, అనంతరం తాళ్లెక్క డానికి తాటి వనానికి వెళ్లాడు. మొగిలయ్య భార్య లచ్చువ్వ 15 రోజుల బాలింత, పురిటి బిడ్డతో మంచంపై ఉంది. మొగిలయ్య భార్య లచ్చువ్వ, తల్లి చెన్నమ్మ ఈ దాడితో భీతిల్లి పోయారు. శని గారం పుల్లయ్య అనే ఆర్యసమాజ్ కార్యకర్త తాటి వనంలో ఉన్న మొగిలయ్యను కలిసి రజాకార్ల దాడి గురించి చెప్పాడు. దాడి గురించి విన్న మొగిలయ్య ఒక్క క్షణం నిశ్చేష్టుడై, మరుక్షణం తన ఇంటివైపు పరుగు తీసాడు. ఆ ఇంట్లో ఉన్న వాళ్లంతా వందల మంది రజాకార్ల చేతుల్లో చనిపోయేట్టుగా ఉందని భావించి, తన ఇంటి వెనుక దర్వాజా నుండి రజాకార్ల కంటబడకుండ ఇంట్లోకి వెళ్ళి, మెరుపు వేగంతో ఇంటి సూరు లోని పదునైన కత్తిని తీసి, మెరుపులా రజాకార్ల మూకపై పడి యుద్ధం మొదలు పెట్టాడు. ఈ దాడికి నాయకత్వం వహించిన ఖాసీం షరీఫ్ తో సహా, రజాకార్లంతా చీమల పుట్ట చెదిరి నట్లుగా చెదిరి పోయారు. రజాకార్లు తిరిగి మొగిలయ్య పై మూకుమ్మడిగా రెండవ మారు దాడికి పాల్పడ్డారు. రెండవసారీ మొగిలయ్య వారిని తరిమివేశాడు, కానీ మూడవసారి దాడిలో ఖాసీం షరీఫ్ బల్లెంతో మొగిలయ్య వైపు వస్తున్నప్పుడు, మొగిలయ్య తన శత్రువును నరకడానికి తన ఎత్తిన కత్తిని తన ఇంటి ముందు గల పందిరి గుంజల మధ్య చిక్కుకుంది. ఇదే అదనుగా భావించిన షరీఫ్ తన బల్లెంతో మొగిలయ్య గుండెల మీద పొడిచాడు. అలా రజాకార్ల మూకుమ్మడి దాడిలో మొగిలయ్య అమరుడైనాడు.మొగిలయ్యను చంపిన ఖాసీం షరీఫ్ ని అతని అనుయాయులు, తమ భుజాలపై మోస్తూ ఇప్పటి వరంగల్ చౌరస్తాకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అప్పటి వరంగల్ తాలుకా దార్ (కలెక్టర్) అబ్దుల్ మోహిత్ మిల్ ఎదురేగి, హంతకు డైన ఖాసీం షరీఫ్ కు పూలమాల వేసి ఆలింగనం చేసుకున్నాడు. జెండా ఎత్తిన నాయకులకు ప్రాణభిక్ష పెట్టి, త్యాగనిరతి కి ప్రతిరూపంగా నిలిచి, 25 సంవత్సరాల వయస్సులోనే అమరుడైన నిష్కళంక దేశభక్తుడు బత్తిని మొగిలయ్య స్మృతి చిరస్మర ణీయంగా మిగిలి పోవాలని వరంగల్ నడిబొడ్డున గల జె.పి.ఎన్ రోడ్ లో 1954 లో మొగిలయ్య స్మారక భవనాన్ని ప్రజలు ఏర్పాటు చేసారు.

# హరికథా పితామహుడు ఆదిభట్ల

తెలుగువారి కళాసాహిత్య సంగీత చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని సృష్టించిన అపురూప కళారూపం హరికథ. కేవలం ఒక్క కళాకారుడు సంగీత, సాహిత్య, నృత్య, అభినయ కళాభినివేశంతో మృదంగం, వయొలిన్ వాద్య సహకారంతో శ్రోతలను ఆధ్యాత్మిక, కళాసాగరంలో ఓలలాడించే కళారూప సృష్టి హరికథ. సంగీతం, సాహిత్యం మరియు నృత్యాల మేళవింపుతో హరికథ ప్రక్రియని సృజించి 'హరికథా పితామహులుగా, కథావాగ్గేయకారులు'గా ప్రఖ్యాతిగాంచారు ఆదిభట్ల నారాయణదాసు. ఆయన ప్రాచీన వాగ్గేయకారుల కోవకు చెందినవారు. కవిత్వం, సంగీతం, నాట్యం అనే మూడు రంగాలలోనూ తనకున్న ప్రతిభను జోడించి నారాయణదాసు హరికథ అనే కళను అత్యున్నత శిఖరాలకు చేర్చారు. మూడింటి కలయికకూ భక్తి అనే భావం ప్రాణంగా హరికథలు రచన చేసి, తెలుగు నాటనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా హరికథా ప్రదర్శనలిచ్చి ప్రజల మన్ననలను పొందిన కళాకారుడాయన. హరికథ' అనే పేరువింటే నారాయణదాసు, నారాయణదాసుగారు పేరువింటే 'హరికథ' తెలుగు రాష్ట్రములలో వెంటనే స్ఫురిస్తాయి. నారాయణదాసుగారు జగత్ప్రసిద్దులైన హరికథ పితామహులు, కారణ జన్ములు, విద్వత్కవీంద్రులు, భక్తాగ్రణ్యులు. తాము జీవితంలో భక్తినీ, రక్తినీ, ముక్తినీ పుష్కలంగా పొంది తమను దర్శించిన వారికీ, విన్నవారికీ, శుశ్రూష ఒనర్చినవారికీ వాటిని ప్రసాదించిన మహానుభావులు. వేదశాస్త్ర పురాణేతిహాసాదులలోని సర్వసారజ్ఞులు. సంగీత, సాహిత్య, కవితా, నృత్య వాద్యములలో అసమాన ప్రజ్ఞాధురీణులు, కళాప్రపూర్ణులు, సర్వస్వతంత్రులు. శృంగారరస భరితులు, సరస్వతీ అంశ సంభవులు, గాన గంధర్వులు. హరికథారచనకు, ప్రచారానికి మార్గదర్శకులు. పంచముఖి, షణ్ముఖివంటి అసాధ్యములైన తాళములలో రచనలుచేసి, గానంచేసి విద్వాంసుల మన్ననలు పొందిన ఘనవిద్వాంసులు. సహజ పాండిత్య మండితులై సంగీతము, సాహిత్యము, నాట్యము, పాత్రాభినయము, కవిత్వము, వేదాంతము, వ్యాకరణము, జ్యోతిష్యము, ఆయుర్వేదము ఆది విద్యలలోబీ సంస్కృతము, ఆంధ్రము, హిందీ, ఉర్దూ, పారసీకము, అరబ్బీ భాషలయందు అసమానమైన పాండిత్యమును సంపాదించారు. తారకం, హరికథామృతం అనే సంస్కృత కావ్యాలను రచించి జర్మను పండితుల మెప్పు పొందారు. ఋగ్వేదాన్ని స్వర సహింతంగా అచ్చ తెనుగు లోనికి అనువదించి వేదంలోని విజ్ఞానాన్నీ, మంత్రమహిమని తెలుగువారికి తెలియచేసారు. ఆంగ్లభాషనుండి వివిధ కవుల రచనలు కొన్ని కొన్నిటిని విశ్లేషించి షేక్స్పియర్ నాటక రంగములోని ఘట్టములను హృద్యముగా తెలుగులోకి అనువదించారు. ఆయన గాత్ర నిస్వనంలో మైకు, లౌడ్ స్పీకర్లు సహజంగానే అమరి ఉన్నాయంటారు. కంఠం ఎత్తిపాడితే అయిదువేల శ్రోతలకైనప్పటికీ అవలీలగా అందే గాత్ర సౌలభ్యం ఉండేదట.శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు 1864 ఆగష్టు 31న ఆంధ్రప్రదేశ్ లోని నాటి పార్వతీపుర సమీప అజ్జాడ అనే గ్రామంలో (ప్రస్తుతం విజయనగరం జిల్లా) వేంకటచయన, లక్ష్మీనరసమాంబలకు జన్మించారు. ఆయన అసలు పేరు సూర్య నారాయణ. హరికథకుడిగా ప్రసిద్ధి చెందాక ఆయన నారాయణ దాసుగా మార్చుకున్నారు. ఏకసంధాగ్రహిగా, చిరు ప్రాయంలోనే పద్యాలు, శ్లోకాలు విని కంఠస్థం చేసేవారు. కేవలం ఐదేళ్ళ వయసులో నే భాగవతంలోని పద్యాలు ఎన్నో చెప్పేవారట.హరికథ అంటే ఏమిటో తెలియని కాలంలో తెలుగు రాష్ట్రములలో దాన్ని రుచి చూపడమేకాక పలువురికి ఉపదేశించిన మహోపాధ్యాయులు. కవిత్వం చెప్పే నైపుణ్యంకూడా ఉండేది. పోతన భాగవతము వలన ప్రభావితులై, ఎన్నో హరికథలను రచించారు. కథాకాలక్షేపము విలక్షణ మైనది. స్వవిరచిత కథతో, కవిత్వము, పాటలతో పామరులను సైతం చమత్కారమగు మాటలతోను మెప్పించేవారట. మైసూరు మహారాజు దర్బారులో తన వీణావాద్య కౌశల్యంచే మహారాజు మెప్పుపొంది సన్మానాలు అందుకొన్నారు. మహారాజు గాత్రాన్ని ఫోనో గ్రాముద్వారా రికార్డు చేయించుకొని తరచూ వినేవారట. విజయరామ గాన కళాశాల ప్రథమ ప్రధానాచార్య (1919లో) పదవిలో 17 ఏళ్లు పని చేశారు. జానకీశపథము, రుక్మిణీ కళ్యాణము, గజేంద్ర మోక్షము, ప్రహ్లాదచరిత్ర, ధ్రువోపాఖ్యానము, మార్కండేయోపాఖ్యానము, భీష్మ చరిత్రము, సావిత్రీ చరిత్రము, యదార్థ రామాయణము మున్నగు హరికథలు, హరికథలు రచించారు. పెక్కు శతకములను (శ్రీరామచంద్రశతకము, కాశీ శతకము), కావ్యములను (ఉమర్ ఖయాం, బాటసారి), జగజ్జ్యోతి అనే వేదాంత గ్రంథమును, తారకమను శృంగార ప్రబంధమును, 'నవరసతరంగిణి' అను సంగీతశాస్త్ర గ్రంథమును రచించినారు. భారత కోకిల' సరోజినీదేవి నాయుడు, 'విశ్వకవి' రవీంద్రనాథ్ ఠాకూర్, సుప్రసిద్ధ గాయనీమణి జానకిబాయీ, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, వంటి మహనీయుల ప్రశంసలనందుకొన్న ప్రతిభాశాలి. ఆయన రచించిన 'జానకీ శపథం' (ఉత్తర రామచరిత్ర) హరికథ ఒక సంగీత కళాఖండం. అందులో ఆయన పూర్వాంగ, ఉత్తరాంగములకు చెందిన 35 రాగాలను తీసి, వాటిలో కీర్తనలు వ్రాసారు. ఆ కీర్తనలు గానం చెయ్యడం సామాన్య సంగీత కళాకారులకు కష్ట సాధ్యం. కలకత్తానుండి కన్యాకుమారి వరకు దాసు దేశ పర్యటనలు చేసేవారు. చిన్న గ్రామాలు, పట్టణములు, సంస్థలు విద్వత్సభలలో, దేవాలయాలలో, రాజ దర్బారులలో, అంతఃపురాలలో దాసుగారు చేసిన హరికథా కార్యక్రమాలు వేలకువేలు ఉన్నాయి. సామాన్యులు మొదలుకొని ప్రతిభావంతులు, అష్టావధాన శతావధానులు చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, కాశీ కృష్ణమాచార్యులు, జంధ్యాల పాపయ్యశాస్త్రి, సర్వేపల్లి రాధాకృష్ణ (రాష్ట్రపతి)... ఒక్కరేమిటి అన్ని వర్గాల వారు వేలాది దాసుగారి హరికథా గానానికి, కవితాశక్తికి, సంగీత - లయల పాండిత్యానికి, ముగ్ధులై ఆనందిచేవారట. సుమారు ఆరున్నర దశాబ్దాల సంగీత, సాహిత్య, హరికథా కళా ప్రస్థానంలో ఆయన అందుకోని సన్మానం లేదేమో. రాజ సన్మానాలూ, పౌర సన్మానాలూ, బిరుదు ప్రదానాలూ, గజారోహణలు, సువర్ణ ఘంటాకంకణ ధారణలూ, గండపెండేర ధారణలూ ఇలా ఎన్నెన్నో గౌరవాలు ఆయనకు లభించాయి. దైవ సంకల్పమో, యాదృచ్ఛికమో గాని, త్యాగరాజు మరణించిన తిథి పుష్య బహుళ పంచమినాడే, 1945 జనవరి 2న, నారాయణ దాసు దేహాన్ని వదలి వెళ్లడం విశేషం.

# నార్త్ సిటీకి మెట్రో

వాస్తవానికి నగరంలో ప్రజా రవాణాలో అతి కీలకమైన మెట్రో రైలుకు విపరీతమైన డిమాండ్ పెరుగుతోంది. రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి తప్పించుకుని నిమిషాల వ్యవధిలో గమ్యస్థానాలకు చేరుకునే విధంగా దోహదపడుతున్న మెట్రో కోసం కొంతకాలంగా వివిధ ప్రాంతాల ప్రజలు పోటీ పడుతున్నారు. అధునాతన రవాణా వ్యవస్థ ద్వారా తమ పరిసరాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశిస్తున్నారు. ఈ క్రమంలో మహానగరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నార్త్‌సిటీకి మెట్రోను నడిపించాలని స్థానికులు కొన్ని నెలలుగా గట్టిగా కోరుతున్నారు. ఈ మేరకు 2024 జనవరి 29న మేడ్చల్ మెట్రో సాధన సమితి పేరుతో ప్రత్యేక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

**నార్త్‌సిటీలో ఈ కారిడార్లకు డిమాండ్..**

హైదరాబాద్‌కు ఉత్తర ప్రాంతంలో ఉన్న ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్–బోయిన్‌పల్లి పోలీసస్టేషన్–మిలిటరీ డెయిరీఫామ్ రోడ్డు–కొంపల్లి–మేడ్చల్ వరకు (22 కిలోమీటర్లు), జేబీఎస్ నుంచి శామీర్‌పేట్–తూముకుంట వరకు (19 కిలోమీటర్లు), తార్నాక నుంచి ఈసీఐఎల్–నాగారం–కీసర వరకు (20 కిలోమీటర్లు), బోయిన్‌పల్లి పోలీసస్టేషన్ నుంచి మూసాపేట్ వై జంక్షన్–బాలానగర్–సూరారం–గండిమైసమ్మ వరకు (21 కిలోమీటర్లు) మెట్రో కారిడార్లను నిర్మించాలని మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు కోరుతూ వస్తున్నారు. రెండో దశలోనే ఈ పనులను చేపట్టాలని, తద్వారా స్థానికులకు మెట్రో రైలు రవాణా సౌకర్యం లభించడంతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని పేర్కొంటున్నారు. ఈ మేరకు మేడ్చల్ మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో ఏడాది కాలంగా వివిధ రూపాల్లో ఆందోళనలు, నిరసనల ద్వారా ప్రభుత్వానికి తమ డిమాండ్లను చెప్పారు. ఇదే సమయంలో స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ పెద్దలను, మెట్రో రైలు అధికారులను తరచూ కలుస్తూ విజ్ఞాపన పత్రాలను అందజేస్తున్నారు. కాగా, నార్త్‌సిటీలో ఆయా ప్రాంతాలకు చెందిన 25 వేల మందితో ఆన్‌లైన్ ద్వారా సంతకాల సేకరణ చేపట్టి ప్రధాని నరేంద్రమోదీకి, సీఎం రేవంత్‌రెడ్డికి పంపించారు. ఉత్తర ప్రాంతానికి మెట్రో రైలు వస్తే లక్షలాది మందికి ప్రతిరోజూ మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుందని పేర్కొన్నారు.

**ప్రభుత్వ నిర్ణయంతో సంతోషం..**

మెట్రో రెండో దశ విస్తరణలో భాగంగా పార్ట్–ఎ లోని ఐదు కారిడార్లకు సంబంధించిన డీపీఆర్‌ను 2024 నవంబరు 4న రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంతో హెచ్ఏఎంఎల్ అధికారులు కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయం తెలిసిందే. ఈ డీపీఆర్‌కు మరో మూడు నెలల్లో గ్రీన్‌సిగ్నల్ లభించనున్నట్లు తెలుస్తోంది. అయితే నార్త్‌సిటీలో గతంలో ప్రతిపాదించిన కారిడార్లను కూడా రెండో దశలోనే చేర్చి పనులను పూర్తి చేయాలని మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు మూడు నాలుగు నెలలుగా తమ పోరాటాన్ని ఉధృతం చేశారు. ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళు_న్నారు. కాగా, ఆన్‌లైన్ ద్వారా సేకరించిన సంతకాలకు స్పందించిన ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంవో) కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపించినట్లు తెలిసింది. అలాగే కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ కార్యాలయం నుంచి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి, హైదరాబాద్ మెట్రో రైలు కార్యాలయానికి లేఖలు రావడంతో ప్రభుత్వ పెద్దలు ప్రత్యేక దృష్టి సారించారు.

**మిగతా రెండు కారిడార్లను చేర్చండి**

నార్త్‌సిటీ మెట్రోకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలపడం చాలా సంతోషంగా ఉంది. మా ప్రాంతానికి మెట్రో రైలు కావాలని కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్నాం. మా ఆకాంక్షను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని కొత్త సంవత్సరం రోజున గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం ఆనందంగా ఉంది. ప్యారడైజ్– మేడ్చల్, జేబీఎస–శామీర్‌పేట మాదిరిగానే తార్నాక–ఈసీఐఎల్–కీసరవరకు, బోయిన్‌పల్లి పోలీసస్టేషన్–గండిమైసమ్మ కారిడార్లను కూడా రెండో దశలోనే చేర్చాలి. ప్రజారవాణా వ్యవస్థను మెరుగుపరిస్తేనే నగరం మరింత అభివృద్ధి చెందుతుంది.

**- మామిడి సంపత్‌రెడ్డి, మేడ్చల్ మెట్రోసాధన సమితి వ్యవస్థాపక సభ్యుడు**

హైదరాబాద్ మెట్రో రైలు
ప్రాజెక్టు స్వరూపం (కి.మీ.లలో)
మొదటి దశ
కారిడార్–1 (ఎల్‌బీనగర్–మియాపూర్) 29
కారిడార్–2 (జేబీఎస–ఎంజీబీఎస్) 11
కారిడార్–3 (నాగోల్ – రాయదుర్గం) 29
రెండో దశ– పార్ట్–ఎ
ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట 7.5
నాగోల్–ఎల్‌బీనగర్–చాంద్రాయణగుట్ట
–ఆరాంఘర్–శంషాబాద్ 36.4
రాయదుర్గం – కోకాపేట నియోపోలిస్ 11.6
మియాపూర్ – బీహెచ్ఈఎల్– పటాన్‌చెరు 13.4
ఎల్‌బీనగర్ – వనస్థలిపురం– హయత్‌నగర్ 7.1
శంషాబాద్ ఎయిర్‌పోర్టు–ఓఆర్ఆర్
మీదుగా కొంగరకలాన్– ఫోర్త్ సిటీ 40
రెండో దశ– పార్ట్–బి
ప్యారడైజ్– మేడ్చల్ 23
జేబీఎస్ – శామీర్‌పేట 22

**కారిడార్ల నిర్మాణం ఇలా..**

రెండో దశలో పార్ట్–బి కింద రెండు కారిడార్లను చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి.. హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. ప్యారడైజ్– మేడ్చల్ కారిడార్‌లో భాగంగా ప్యారడైజ్ మెట్రోస్టేషన్, తాడ్‌బండ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్ వరకు, జేబీఎస–శామీర్‌పేట్ కారిడార్ కింద జేబీఎస్, విక్రమ్‌పురి, కారా?నా, తిరుమలగిరి, లోతుకుంట, అల్వాల్, బొల్లారం, హకీంపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్ వరకు కారిడార్ విస్తరించి ఉంటుందని హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. కాగా, గతంలో మల్కాజిగిరి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన తనకు నార్త్‌సిటీ ప్రాంత ట్రాఫిక్ సమస్యలపై, ఆయా కారిడార్ల రూట్ మ్యాప్‌లపై అవగాహన ఉందని, అయినప్పటికీ రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలను కూడా తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఎండీ తెలిపారు. డీపీఆర్ తయారీని మూడు నెలల్లోగా పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు. సీఎం ఆదేశాలతో డీపీఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్ల తయారీ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# భీమా కోరేగావ్ యుద్ధాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**-ప్రస్తుత పరిస్థితులలో హక్కుల కొరకు రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది**

**-రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్**



బీమా కొరిగావ్ లో పిస్వా బ్రాహ్మణ సైన్యం పై విజయం సాధించినందుకు జనవరి 1న విజయావోత్సవాలను జరుపుకుంటూ ఆ పోరాటంలో వీరమరణం పొందిన మహర్ సైనికులను స్మరించుకుంటూ మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మహర్ అమరవీరుల ప్రత్యేకంగా తయారు చేసిన స్థూపానికి ఘనంగా నివాలలు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ భీమా కోరేగావ్ యుద్ధ గాథల్ని స్మరించుకోవడానికి మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర కార్యక్రమం నిర్వహించిందుకు ధన్యవాదాలు తెలిపారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. బడిలో మనకు చెప్పిన మన చరిత్ర సింహాలు తమ చరిత్ర తాము చెప్పుకోలేనంత కాలం వేటగాడు చెప్పిన పిట్టకథలే చరిత్ర అవుతుందనీ అన్నారు. మూతికి ముంతలు, ముడ్డికి చిపురులు. కంచికచర్ల, కారం చెడు, చుండూరు కథలు, దేశ వ్యాప్తంగా ఇంక జరుగుతూనే ఉన్నాయన్నారు. రాజకీయ అధికారం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజల పై దాడులు అత్యాచారాలు, హత్యలు, మాన బంగాలు, లైంగిక వేదింపులు భారత దేశంలో జరుగుతున్నాయని వీటిని ఆసరాగా చేసుకొని, ఇతర దేశాలలో మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయి. ఇక్కడ పని లేదు ఉద్యోగాలు లేవు బతకడానికి బయట దేశాలకు వలస పోతే పాలకుల వలన అక్కడ రక్షణ లేకుండ పోయిందనీ అన్నారు. ఇంకెన్నాళ్లు రా ఝల్ కారి, కన్నమనీడు, భీమా కోరేగావ్ ల యుద్ధ గాథలు పాడరా కనీసం చరిత్రలను తెలుసుకోవాలని కుల వివక్ష చూపించిన పీష్వా రాజులపై మహర్ పోరాట యోధుల యుద్ధ విజయానికి చిహ్నమే భీమా కోరేగావ్ అన్నారు ఐదు వందల మంది మహర్ వీరులు 28 వేల మంది పీష్వా సైన్యంతో మహారాష్ట్ర లోని పూణే దగ్గర బీమా కోరేగావ్ లోని భీమా నది వద్ద భీకర యుద్ధం చేసి 1818 డిసెంబర్ 27 నుంచి జనవరి 1న తెల్లారేసారికి విజయం సాధించారు. అపార సైనిక బలగం కలిగిన పీష్వా రాజ్యంతో యుద్ధం చేయలేని బ్రిటిష్ వాళ్ళు తమతో కలిసి పోరాడాలని మహర్లను కోరారు. అప్పటి మహా నాయకుడు సిద్ నాక్ పీష్వా సైన్యాధికారి బాపు గోకలే వద్దకు వెళ్లి పశువుల కన్నా హీనంగా చూడబడుతున్న తమ గౌరవం బతికే అవకాశం కల్పించాలని కోరారు. యుద్ధం చేసిన చేయకపోయినా మీ బతుకులకు మేము ఇచ్చే స్థానం ఇంతేనని ఘోకలే ఖరాఖండిగా చెప్పారు. వేల సంవత్సరాల బానిస సంకెళ్లు తెంచుకోవాలని ప్రతిన భూని ఐదువందల మంది మహర్ సైన్యం, రెండు వందల మంది బ్రిటిష్ సైన్యంతో కలిసి రెండు వందల కిలోమీటర్ల నడిచి భీమా నది ఒడ్డుకు చేరుకున్నారు. 20 వేల మంది పదాతి దళం, 8వేల మంది అశ్విక దళంతో కనుచూపుమేరలో కనిపిస్తున్న పీష్వా సైన్యాన్ని చూస్తే ఎవరికైనా వణుకు పుడుతుంది. బ్రిటీష్ సైన్యం బయపడి వెనకడుగు వేసిన మాహర్ సైన్యం వెనకడుగు వేయకుండా బతికితే పోరాట వీరులుగా బతకాలని లేదంటే హీనమైన బతుకులతో చావాలని నిర్ణయించుకున్న మహర్ సైన్యం పీష్వా సైన్యంతో యుద్ధానికి తలపడిందనీ అన్నారు. తిండి లేకుండా కాలినడకన వచ్చి మహర్ సైన్యం సింహం లాగా పిష్వా సైన్యాన్ని ఎదుర్కోవడాన్ని చూసి బ్రిటిష్ లెఫ్టినెంట్ కాల్నల్ ఆశ్చర్యపోయారు, భీకర పోరాటంలో బ్రాహ్మణ పీష్య సైన్యం 28వేల మందిని ఊచ కోత కోస్తే బీమా నది ఎర్రబడింది. పీష్వా సైన్యం వెనక్కి తగ్గింది. ఈ పోరాటంలో అతి కొద్ది మంది కేవలం 13 మంది అమరులైన మహర్ సైనికులకు బ్రిటిష్ వారు స్మారక స్తూపం కట్టించడమే కాకుండా మహర్ సైనికులతో మహర్ రెజిమెంట్ ఏర్పాటు చేశారు, ఇంత పెద్ద చరిత్ర మనదని అన్నారు. నరనారాణ పౌరుషం నిండుకున్న స్థూపం బాబాసాహెబ్ డాక్టర్ బీహార్ అంబేద్కర్ జీవించి ఉన్నంతకాలం ప్రతి సంవత్సరం జనవరి 1న బీమా కోరేగావ్ వచ్చి మహర్ వీరుల విజయోత్సవ స్థూపం దగ్గరే రోజంతా గడిపేవారు. ప్రతి సంవత్సరం లక్షలాదిమంది. కోట్లాది మంది భీమ్ వారసులు చారిత్రాత్మక కోరేగావ్ ని దర్శించి తరిస్తారు. ఈ సంవత్సరం దాదాపు ఐదు కోట్లకు పైగా ఇప్పటికే దర్శించుకున్నారని గవ్వల శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమాంలో కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంటరీ ఎంపి అభ్యర్థి అత్రం సుగుణ, అల్ ఇండియా అద్వకేట్ పోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుల రాజలింగం, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బొర్లకుంట ప్రభుదాస్, జన్నారం మండల అధ్యక్షులు సిటిమల్ల భరత్, ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ కుమార్, జన్నారం మండల తాజ మాజీ జడ్ పి టి సి ఎర్ర చంద్రశేఖర్ గుప్తా, నేతకాని, మహర్ కుల సంఘం రాష్ట్ర జేపీసీ రాష్ట్ర నాయకులు తాళ్లపెల్లి రాజేశ్వర్, రాష్ట్ర జిల్లా మండల నాయకులు జాడి వెంకట్, జునుగురు మల్లేష్, తులసిపతి, జక్కుల సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ కామారెడ్డి బ్రాంచ్ ఆర్థిక సహాయం




కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి కాంప్లెక్స్ పరిధిలోగల కాకతీయ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఐడిబిఐ బ్యాంకు కామారెడ్డి బ్రాంచ్ వారు స్కూలు కు డెస్క్ బెంచి ల ఫర్నిచర్ కొనుగోలుకై , ఎనభై రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో నేడు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ శరత్ కుమార్ కామత్ మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతుల కల్పనలో తమ బ్యాంకు ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్ జోన్ జనరల్ మేనేజర్ శ్రీ వి వాసుదేవన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని వసతులు కల్పించడానికి ప్రయత్నిస్తామన్నారు. హైదరాబాద్ రీజినల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ వెంకటేష్ దీవనపల్లి మాట్లాడుతూ,ప్రభుత్వ బడుల అభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ప్రధానమైనదని పేర్కొన్నారు. కౌన్సిలర్ కృష్ణాజి రావు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి మరింత సహకరించాల్సిందిగా బ్యాంకు వారికి విజ్ఞప్తి చేశారు. దేవునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గంగా కిషన్ మాట్లాడుతూ, తమ కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ స్కూలు కు ఫర్నిచర్ అందించి చేయూతను ఇచ్చినందుకు ఐడిబిఐ బ్యాంకు వారికి ధన్యవాదాలు తెలిపారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి శైలజ మాట్లాడుతూ , పాఠశాల అభివృద్ధికి ఐడీబిఐ బ్యాంక్ తోడ్పాటును అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయురాలు , నిషాత్ , స్రవంతి,మాధవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి సంధ్య భాయ్, సమాజ సేవకులు రాజేశ్వర్ , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేను మారాను.. మీరూ మారండి!

పని చేయని వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తన పనితీరుపైనా రిపోర్టు కార్డును తెప్పించుకున్నానని చెప్పారు. “నా గురించి మీరు అనుకుంటున్నట్టే మీ గురించీ కింది స్థాయి నేతలూ అనుకుంటారు అని గుర్తెరగాలి” అని వ్యాఖ్యానించారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని పలువురు మంత్రులు, పార్టీ ప్రజా ప్రతినిధులు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో రేవంత్ అరగంట పాటు సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, పొన్నం, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, పార్టీ ఎమ్మెల్యేలు బాలూ నాయక్, మధుసూధన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, మఖన్‌సింగ్ ఠాకూర్, రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, పర్ణికా రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, మత్స్య కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఏడాది పాలనలో తెలిసి తప్పుచేయలేదు**

రానున్న వంద రోజుల్లో పురపాలికలు సహా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తికానున్నాయని భేటీ సందర్భంగా నేతలతో రేవంత్ చెప్పారు. “వచ్చే వంద రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయబోతోంది. ఎలాగూ గెలుస్తున్నం కదా అని ఆటను లైట్‌గా తీసుకోవొద్దు. భారం మొత్తం కెప్టెన్‌పైనే వదిలేయొద్దు. ఫీల్డింగ్, కీపింగ్, బౌలింగ్.. ఇలా ఎవరి నైపుణ్యాన్ని వారు సమష్టిగా ప్రదర్శిస్తేనే ఆటను గెలుస్తం. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నాలుగు స్థంభాల్లా నిలబడి అభ్యర్థుల్ని గెలిపించాలి” అని వ్యాఖ్యానించారు. రుణమాఫీ సహా రైతులకు అమలు చేసిన పథకాల పట్ల గ్రామీణ ప్రాంతాల్లో సానుకూలత ఉందని, సంక్రాంతి తర్వాత రైతు భరోసా కూడా అమలు చేయనున్నామని చెప్పారు. వీటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కలిసికట్టుగా పనిచేసి.. కార్యకర్తలనూ కలుపుకొని వెళ్లాలని సూచించారు. ఎలాంటి గ్రూపు తగాదాలూ లేకుండా చూసుకోవాలని, ఉన్నచోట్ల సర్దుకుపోయి ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. “ఏడాది పాలనలో మనకు తెలిసి తప్పు చేయలేదు. తెలియకుండా జరిగిన తప్పులపై చర్యలు తీసుకున్నాం” అని వ్యాఖ్యానించారు. ఏడాది పాలన అనుభవాలు వచ్చే నాలుగేళ్లకు ఉపయోగపడతాయన్నారు. అంగన్‌వాడీలు, డీలర్ల నియామకాల్లో పార్టీ నాయకులకు అవకాశం ఇవ్వాలంటూ ఓ మంత్రి కోరగా.. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు తీసుకుని పారదర్శకంగా నియామకాలు చేపట్టకుంటే తప్పుడు సంకేతాలు వెళతాయని చెప్పారు.


**పార్టీ కోసం కష్టపడ్డోళ్లకే టికెట్లు!**

పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డ నేతలకే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలంటూ పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కనీసంగా 80 శాతం టికెట్లు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేతలకే ఇవ్వాలన్నారు. స్థానిక పరిస్థితుల కారణంగా ఇవ్వలేకపోయిన చోట్ల.. జిల్లా స్థాయిల్లో ఉండే నామినేటెడ్ పోస్టుల్లో వారిని సర్దుబాటు చేయాలని సూచించారు. అన్ని మునిసిపాలిటీలు, జెడ్పీల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీ అభ్యర్థులను గెలిపించే విషయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. మండలాల వారీగా బాధ్యతలు తీసుకుని పని చేయాలన్నారు. కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆషామాషీగా గెలిచిన వారు కాదని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అభ్యర్థులను గెలిపించి వారి సమర్థత నిరూపించుకోవాలని సూచించారు.

**నవ వసంతంలో విజయ గీతికగా..**

ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. “నవ వసంతంలో విశ్వవేదికపై.. విజయ గీతికగా తెలంగాణ స్థానం.. ప్రస్థానం ఉండాలి. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ నూతన సంవత్సరం సుఖ సంతోషాలను నింపాలని మనసారా కోరుకుంటూ.. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు” అంటూ బుధవారం తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కాగా ముఖ్యమంత్రి సహాయనిధికి సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యం రూ.20లక్షలను అందజేసింది. ఈ మేరకు బుధవారం పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత చెక్కును సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కలిసి అందజేశారు.

# భీమా కోరేగావ్ స్ఫూర్తితో పోరాడుదాం ఆత్రం సుగుణక్క



హక్కుల సాధనకోసం నిరంతరం భీమా కోరేగావ్ స్ఫూర్తితో పోరాడుదామని, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పిలుపునిచ్చారు. బుధవారం ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల కేంద్రంలో బీమా కోరేగావ్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌక్‌లో దళితులు, దళిత సంఘాల నాయకులతో కలిసి సుగుణక్క అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేశారు. అనంతరం భీమా కోరేగావ్‌లో 1818 జనవరి 1న జరిగిన యుద్ధంలో వీరమరణం పొంది అమరులైన మహార్ సైనికుల ధైర్య సాహసాలను గుర్తుచేస్తూ స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కుల వ్యవస్థ దుర్మార్గపు అణచివేత, వివక్ష, అంటరాని తనం నుండి విముక్తి పొందడానికి మహార్ పీడిత కులానికి చెందిన ఐదు వందలమంది సైనికులు 1818 జనవరి ఒకటవ తేదీ నాడు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ తరఫున పీష్వా సైన్యంతో భీమానది ఒడ్డున వీరోచితంగా పోరాడి విజయం సాధించారని వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు గవ్వల శ్రీకాంత్, జన్నారం మండల అధ్యక్షులు భరత్ కుమార్, గొర్లకుంట ప్రభుదాస్, గడ్డం శ్రీనివాస్,తాళ్లపల్లి రాజేశ్వరి,జక్కుల సురేష్, జన్నారం మండల మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, గుర్రం మోహన్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వజ్జ సారన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



కొత్తగూడ తెలంగాణ సేన

కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సారయ్యను వారి స్వగృహం పోలారంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల నాయకులు సోలెం వెంకన్న, బీసీ సెల్ మండల నాయకులు కట్రోజు బిక్షపతి ఈ కార్యక్రమంలో వజ్జ సారయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీపై నాపై ప్రేమతో నాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సోదరులు మిత్రులు వారికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు

## ఎమ్మెల్యే దొంతి ని కలిసిన పత్తి నాయక్ తండా వాసులు..



నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పత్తి నాయక్ తండా వాసులు కలిసారు..మేము మీతో చేయు మనవి ఏమనగా .. పత్తి నాయక్ తండాను తిరిగి మా పాత గ్రామపంచాయతీ అమీనాబాద్ లో విలీనం చేయగలరని ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని కలిసి విన్నవించుకోవడం జరిగింది ఉమ్మడి గ్రామపంచాయతీ ఉన్నప్పుడు మేము అన్ని రకాల అభివృద్ధి జరిగిందని కొందరు పనిగట్టుకుని కుటుంబ పాలన వారసత్వ రాజకీయాల కోసం స్వార్థంతో ఆలోచిస్తూ అసత్య ఆరోపణ చేస్తూన్నారని అన్నారు. దయచేసి మా గ్రామ పంచాయతీని ఉమ్మడి గ్రామపంచాయతీ అమీనాబాద్ లో కల్పగలరని ఎమ్మెల్యే ని కోరినాము.. ఎమ్మెల్యే అన్ని విధాలు ఆలోచించి న్యాయం చేస్తానని తెలపడం జరిగింది..ఈ కార్యక్రమంలో దరావత్ రాములు రఘు రవి భీమా నరేష్ రమేష్ స్వామి విజయ్ గణేష్ శంకర్ గోపి సింగ్ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా టీచర్ సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**-టీచర్ సత్యనారాయణ అభినందనీయుడు**

**- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**

గజ్వేల్, తెలంగాణ సేన న్యూస్ :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం బుధవారం 4 సంవత్సరం 184వ రోజుకు చేరుకుంది, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో టీఎస్ యు టీ ఎఫ్ రాష్ట్ర నాయకుడు లయన్ టీచర్ సత్యనారాయణ జన్మదినం సందర్భంగా అల్పాహారంతో పాటు అరటి పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని టీచర్ సత్యనారాయణ జన్మదినం సందర్భంగా లయన్ క్లబ్ ఆధ్వర్యంలో వారి జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని సత్యనారాయణ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉత్తమ విద్యను అందజేస్తూ మంచి గుర్తింపు పొందారని అన్నారు, అనంతరం టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రతి ఒక్కరూ సేవ నిరతి కలిగి ఉండాలని అన్నారు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు , ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్,నేతి శ్రీనివాస్, పరమేశ్వర చారి, ఎన్నీ సంతోష్,అజయ్, అమర నాగేందర్, ఆదిమూలం నారాయణ, నర్సింలు గౌడ్, టీచర్ నర్సింలు,వల్లంకొండ శ్రీనివాస్,పీ నర్సింలు,రాము తదితరులు పాల్గొన్నారు

## భీమా కోరేగావ్ మహార్ మృతవీరుల స్ఫూర్తిని కొనసాగిద్దాం కేయన్పిఎస్




చీమకుర్తి, తెలంగాణ సేన న్యూస్:

1818 పూణే జిల్లాలోని భీమా నది ఒడ్డున వేలాదిమంది పీష్వసైన్యంతో పోరాడి అంటరానితనం, అమానుషంలేని సమాజం కోసం అశువులు బాసిన మహార్ వీరులను స్మరించుకుంటూ దళిత పీడత కులాల ప్రజలు ఆ చైతన్యంతో ముందుకు సాగాలని కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకట్రావు పిలుపునిచ్చారు. మహారాష్ట్రలోని పీష్వా బ్రాహ్మణ సైన్యం మహర్లను పీడత కులాల ప్రజలను మనుషులుగా గుర్తించకుండా వాళ్లపైన దాడులు అత్యాచారాలు హత్యలు చేస్తూ వేధిస్తూ ఉంటే బ్రిటిష్ రెజిమెంట్లోని సైన్యంలో మహర్లు చేరి ఈఇరవైవేల పీస్వా సైన్యం తో మహర్లు పోరాడి అసువులు బాసిన ఈ రోజున ప్రతి సంవత్సరం భారతదేశంలోని పీడిత ప్రజలందరూ మహార్ల పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూణేలోని భీమా నది ఒడ్డున స్మారక స్తూపాన్ని స్మరిస్తూ ప్రతి సంవత్సరం విజయ్ దివస్గా ప్రకటిస్తున్నారు. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ కుల నిర్మూలనా పోరాట సమితి ఈ కార్యక్రమాన్ని చీమకుర్తి మండలం కె.వి.పాలెంలో నిర్వహించింది.ఈసందర్బంగా. 2025 అంబేద్కర్ క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ప్రజా కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై కోటి కేఎన్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం వెంకటయ్య, కార్యవర్గ సభ్యులు జార్జ్ ,దాసరిఅంకయ్య, పోతురాజు, రాంబాబు ,ఆర్.అంకారావు, చక్రపాణి , వి.బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో పని చేసే వారికి గుర్తింపు ఉంటుంది: ఎమ్మెల్యే శ్రీ గణేష్..



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 1:

కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పార్టీలో పని చేసే వారికే నామినేటెడ్ పోస్టులు ఇస్తామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్ శ్రీ గణేష్ తెలిపారు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని, సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలో ఉన్న ప్రసిద్ధిగాంచిన శ్రీ గణపతి దేవాలయం ధర్మకర్తగా అవకాశం కల్పించాలని రెజిమెంటల్ బజార్ కు చెందిన పి ప్రభాకర్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు విజ్ఞప్తి చేయగా చేయగా అదే విధంగా చైర్మన్ పదవి కూడా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు గణపతి దేవాలయంలో చైర్మన్ పదవి ఇప్పించుటకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న రేఖా గౌడ్



గజ్వేల్, తెలంగాణ సేన న్యూస్ :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుదవారం అయ్యప్ప స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని రేఖ గౌడ్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఈ నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని అందరూ కోరుకున్నది నెరవేరాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందని అన్నారు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా యువ యూత్ సర్వపురం ఆధ్వర్యంలో.. కీ:శే. మునిగాల పద్మ మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ 2025 సీజన్ సంబంధించిన వాల్ పేపర్, కరపత్రాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ జిల్లా నాయకులు రాయడి రవీందర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి బండి రమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్స్ ఎండి పాషా, నాగిశెట్టి ప్రసాద్ నాయకులు శానబోయిన నాగరాజు గోనె యువరాజు పట్టణ ప్రచార కార్యదర్శి మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు పెండ్యాల యాదగిరి పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం అందరికి కలసి రావాలి : పటేల్ రమేష్ రెడ్డి

2025 నూతన సంవత్సరం అందరికి సకల శుభాలు అందించాలని ప్రతి ఒక్కరికి కలసి రావాలని రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం ఆయన నివాసంలో భారీ కేక్ ను కట్ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ యేడాదికి ఆ యేడాధి అభివృద్ధి రెట్టింపు అవుతుందని ప్రజల జీవన స్థితిగతులు మారడంతో పాటు ప్రతి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ సంవత్సరం మరింత అభివృద్ధిని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. అందరి సంక్షేమాన్ని ఆకాంక్షించి పని చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. అనంతరం బాలెంల గ్రామం నుంచి వచ్చిన తంతెనపల్లి సతీష్ రమేష్ రెడ్డి నీ శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలెంల గ్రామ మాజీ సర్పంచ్ మారెపల్లి ప్రభాకర్, ఆలకుంట్ల ముత్తిలింగం, శివరాత్రి బుచ్చిబాబు పేర్ల సైదులు, మామిడి శశికుమార్ తో పాటు కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, సీనియర్ నాయకులు డాక్టర్ రామ్మూర్తియాదవ్, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, పిల్లల రమేష్నాయుడు, వల్దాస్ దేవేందర్, ఎర్రంశెట్టి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం అందజేత



జన్నారం మండలం చర్లపల్లి గ్రామంలో అనారోగ్యం కారణంగా బాధపడుతున్న కుటుంబానికి ఆ గ్రామానికి చెందిన యువ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన జన సారథి యూత్ తరఫున సాట్లగోపాల్ అమ్మ కు అనారోగ్యం కారణంగా బాధపడుతున్నారని తెలుసుకొని ఐదువేలు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబ సభ్యులకు అందించారు. గతంలో కూడా చర్లపల్లి గ్రామంలో ఆర్థిక సాహయాలు అందజేస్తూ, ఆ గ్రామ జన సారథి యూత్ ముందుంటున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు దండవేణి చంద్రమౌళి, రమేష్ ఓ రమేష్ సంతోష్ శ్రీకాంత్ భూమేష్ లక్ష్మణ్ కందుల రమేష్ యూత్ మెంబర్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 110 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 66 వెహికల్స్ సీజ్



కామారెడ్డి జిల్లా పోలీసులు డిసెంబర్ 31 సందర్భంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా కామారెడ్డి వ్యాప్తంగా 110 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు మరియు 66 వెహికల్స్ సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ సింధు శర్మ తెలిపారు. కామారెడ్డి సబ్ డివిజన్లో 60 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు ఎల్లారెడ్డి సబ్ డివిజన్లో 28డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, బాన్సువాడ సబ్ డివిజన్లో 22 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు.కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 66 వెహికిల్స్ సీజ్ చేయడం జరిగింది. ఇక పై కూడా ఎవరు మద్యం త్రాగి వాహనాలు నడపరాదని రహదారి భద్రతా నియమ నిబంధనలను పాటించి ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలు తగ్గే విధంగా పోలీసు శాఖ వారు తీసుకునే చర్యలలో ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాం అని అన్నారు.

## బెల్లం,నాటు సారా,డిఫెన్స్ మద్యం తరలించే కేటుగాళ్ళ ఆటకట్టించిన ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ అధికారులు



నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పరిధిలోని పరిధిలోని కొండపోలు గ్రామం శివారులో అక్రమంగా తరలిస్తున్న 110 కిలోల బెల్లం 25 కిలోల నాటుసార రవాణా ప్రయోగించిన డీఎస్ 76 ఏసి 80 మరియు గ్లామర్ బైక్ టీఎస్ 05 ఈసీ 9586 వాహనం నుండి స్వాధీన పరుచుకొని అక్రమంగా రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులు లావూరియా బాల కోటి, రెహమాన్, రాము, శ్రీను, రమేష్ లపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే నమ్మదగిన సమాచారం మేరకు హైదరాబాద్ నగరానికి చెందిన సత్యనారాయణను మిర్యాలగూడ లో అక్రమ మద్యం ఫుల్ బాటిల్లు విక్రయిస్తున్నాడని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 31 ఫుల్ బాటిల్స్ డిఫెన్స్ మిలటరీ మద్యం సీసాలను సీజ్ చేయడం జరిగింది. కొన్ని మద్యం సీసాలు అమ్మగా వచ్చిన 12000 రూపాయల నగదును స్వాధీన పరచుకోవడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోహిబిషన్ , ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ గౌడ్, లావణ్య, పర్వీన్, సిబ్బంది శ్రీనివాసరెడ్డి, ప్రభువరం, నరేష్, అనిల్ కుమార్, లతీఫ్, సుభాష్, కరుణాకర్, శ్రీవాణి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ చిట్కూల్ చాముండేశ్వరి అమ్మవారి దర్శనం



నూతన సంవత్సర సందర్భంగా చీలాప్ చెడ్ మండల్ చిట్కూల్ చాముండేశ్వరి ఆలయానికి తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చేర్మెన్ యస్. అన్వేష్ రెడ్డి గారు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ చిలిపిచేడ్ మండల అధ్యక్షులు యస్. నారాయణరెడ్డి ఉప అధ్యక్షులు పి. పాండరి,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కె. విట్టల్ రెడ్డి చిట్కూల్ మాజీ సర్పంచ్ జీ. భూమయ్య గ్రామ అధ్యక్షులు జే. వెంకట్ రెడ్డి మైనారిటీ నాయకులు యం. డీ. అఖిల్ బేర్ల సత్తయ్య తదితరులు పాల్గొనటం జరిగింది

## నాణ్యమైన వస్తువులను అమ్మి వినియోగదారుల మన్ననలు పొందాలి

**- ఘనంగా వీరాంజనేయ ట్రేడర్స్ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాపు ప్రారంభోత్సవం**



నాణ్యమైన కంపెనీ మందులు రైతులకు అమ్మి వారి మన్ననలు పొందాలని సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జనగాం క్రాస్ రోడ్ గాంధీనగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వీరాంజనేయ ట్రేడర్స్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపును ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించి అభివృద్ధి చెందాలని వ్యవసాయ రంగానికి సంబంధించిన మందులు యూరియా డిఏపి బస్తాలు నాణ్యమైనవి అతి తక్కువ ధరకు అమ్మి రైతుల మన్ననలు పొందాలని తెలియజేశారు షాపు నిర్వాహకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు ధరావత్ సురేష్,13వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు షేక్ రఫీ, వార్డు ఉపాధ్యక్షులు బి.జానీ నాయక్, శైలేంద్ర చారి, వేణు గౌడ్, బాలెంల ఉప్పలయ్య, వెంకన్న, జక్కలి సైదులు, కనకయ్య, నరసింహ, కే. శ్రీనివాస్, లింగ నాయక్, రవి, రాము, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం



## రాత్రిపూట పెరుగు తింటే ఏమవుతుంది..?

రాత్రిపూట పెరుగు తినడం వల్ల కలిగే లాభాలు , నష్టాలు ఇక్కడ ఉన్నాయి. పెరుగులో క్యాల్షియం, ప్రొటీన్ , ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి, కానీ అధిక కొవ్వు పదార్థాలతో పెరుగు బరువు పెరగడానికి దారితీస్తుంది. పెరుగును ఉదయం లేదా మధ్యాహ్నం తినవచ్చు. ఈ సమయంలో పెరుగు తింటే తేలికగా జీర్ణమవుతుంది. కానీ శ్వాస సమస్యలు ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకూడదు. భోజనం ముగిశాక పెరుగు లేకుంటే చాలా మందికి కడుపు నిండదు. మరికొందరు పెరుగు కాకపోతే మజ్జిగ తాగుతారు. పెరుగు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

పెరుగు తినడం వల్ల కాల్షియం, విటమిన్ డి , విటమిన్ బి12 శరీరానికి సమృద్ధిగా అందుతాయి. అయితే రాత్రిపూట పెరుగు తినడం మంచిదా చెడ్డదా అని ఆలోచించారా? రాత్రి సమయంలో, శరీరంలోని జీవక్రియ మందగిస్తుంది. ఇలాంటి సమయాల్లో జీర్ణ సమస్యలు ఉన్నవారు పెరుగు తింటే సమస్యలు పెరిగే అవకాశం ఉంది. పెరుగులో కొవ్వు , ప్రోటీన్లు ఉంటాయి. ఇవి జీర్ణం కావడానికి సమయం పడుతుంది. కాబట్టి జీర్ణ సమస్యలున్నవారు రాత్రిపూట పెరుగు తింటే సమస్యలు పెరుగుతాయి. కాబట్టి జీర్ణ సమస్యలు ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకూడదు. దగ్గు, జలుబు, ఆస్తమాతో బాధపడేవారు రాత్రిపూట పెరుగు తింటే అధ్వాన్నంగా ఉంటుంది. కాబట్టి రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిది. పెరుగును ఉదయం లేదా మధ్యాహ్నం తినవచ్చు. ఈ సమయంలో పెరుగు తింటే తేలికగా జీర్ణమవుతుంది. కానీ శ్వాసకోశ సమస్యలు లేని వారు రాత్రిపూట పెరుగు తినవచ్చు. కానీ జీర్ణ సమస్యలుంటే మాత్రం తినకూడదు. ఎలాంటి సమస్య లేని వారు ఎప్పుడు కావాలంటే అప్పుడు పెరుగు తినవచ్చు. కానీ పెరుగు కొవ్వు లేకుండా ఉంటే మంచిది. అధిక బరువు తగ్గాలనుకునే వారు పెరుగు తినకూడదు. ఇందులో కొవ్వు శాతం ఎక్కువ. స్కిమ్డ్ మిల్క్‌తో తయారైన పెరుగు తినండి.

ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. తమ బరువును అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నించే వారు స్కిమ్డ్ మిల్క్‌తో చేసిన పెరుగును కూడా తీసుకోవాలి. ఇలా పెరుగు తినడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. పెరుగు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. కాబట్టి మధ్యాహ్నం పూట తినడం మంచిది. పెరుగు తినడం వల్ల జీర్ణవ్యవస్థలోని మంచి బ్యాక్టీరియాకు మేలు జరుగుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పెరుగులో క్యాల్షియం, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల నిర్మాణంలో సహాయపడుతుంది. చర్మాన్ని ఆరోగ్యవంతంగా మార్చుతుంది. శిరోజాలను రక్షిస్తుంది. అందువల్ల పెరుగులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

## చేతులతో తినడం వల్ల ఆరోగ్యమా?



మనం చేతులతో భోజనం చేస్తే నోటిలో, పొట్టలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఆహారాన్ని చేతులతో తినే సంప్రదాయం ఇప్పటికీ చాలా చోట్ల కనిపిస్తుంది. అయితే చేతులతో తినడం అలవాటు మాత్రమే కాదండోయ్..! ఆయుర్వేదం ప్రకారం.. అది మన ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని మీకు తెలుసా? ఈ పద్ధతి ఆహార రుచిని పెంచడవే కాకుండా మన ఇంద్రియాలన్నీ చైతన్యవంతం చేస్తుంది. చేతులతో ఆహారం తినడం వల్ల కలిగే ఏకైక ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. మనం ఆహారాన్ని మన చేతులతో తిన్నప్పుడు మన చేతులు ఆహారంతో కలుస్తాయి. ఈ ప్రక్రియలో మన చర్మం నుండి కొన్ని ఎంజైములు విడుదలవుతాయి. ఈ ఎంజైములు జీర్ణక్రియకు సహాయపడతాయి. ఈ ఎంజైములు చురుగ్గా ఉన్నప్పుడు మన కడుపులో ఆహారం తేలికగా జీర్ణమవుతుంది. దీని వల్ల అజీర్ణం లేదా ఇతర కడుపు సమస్యలు రావు. ఇలా చేతులతో ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. మనం చేతులతో తినేటప్పుడు వేళ్లు ఉపయోగిస్తాం. ఇలా చేయటం వలన చేతుల్లో రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని దృఢత్వాన్ని (కీళ్లలో నొప్పి లేదా అలసట) తగ్గిస్తుంది. మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. చేతులతో తిన్నప్పుడు ఆహారం గ్లైసెమిక్ సూచిక (ఇది చక్కెర స్థాయిలను పెంచుతుంది) తగ్గిస్తుంది. అంటే తిన్న తర్వాత బ్లడ్ షుగర్ లెవెల్ నెమ్మదిగా పెరిగి మధుమేహం వంటి సమస్యలను నివారిస్తుంది. మనం చేతులతో భోజనం చేస్తే నోటిలో, పొట్టలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ బాక్టీరియా శరీరంలోని ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. మనస్తత్వశాస్త్రం ప్రకారం.. చేతులతో ఆహారాన్ని తినడం ద్వారా మన శరీరం ఆకలి గురించి మనకు నిజమైన అవగాహన వస్తుంది. అలాగే భోజనం నిదానంగా చేస్తాం. మనం ఎక్కువ తినాలా వద్దా అని తెలుసుకోవడానికి ఇది సహాయపడుతుంది. ఇది అతిగా తినకుండా మన బరువును అదుపులో ఉంచుకోవడానికి సహాయపడుతుంది.

## పసుపు కలిపిన పాలు ఆరోగ్యానికి మంచిదే



పసుపు ఆరోగ్యానికి చేసే మేలు అంతాఇంతా కాదు. ఎన్నో రోగాల నుంచి కాపాడుతుంది. ముఖ్యంగా చల్లని వాతావరణంలో వైరల్ ఇన్ ఫెక్షన్ల నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చిటికెడు పసుపు పాలల్లో కలిపి రోజూ రాత్రి పూట తాగితే ఆరోగ్యాన్ని రక్షణ కవచంలా కాపాడుతుంది. అయితే కొందరికి మాత్రం పసుపు కలిపిన పాలు విషయంతో సమానం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. పసుపు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అందుకే పసుపును ఆహారంలో తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని మన పూర్వీకులు సైతం చెబుతున్నారు. కానీ అలెర్జీ సమస్యలు ఉంటే, పసుపుకు దూరంగా ఉండాలట. లేదంటే చర్మ సంబంధిత సమస్యలు, కడుపునొప్పి రావచ్చు. పసుపులో కర్కుమిన్ చాలా ఎక్కువగా ఉంటుంది. చలికాలంలో వ్యాధుల నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి గోల్డెన్ మిల్క్ ఎంతో ఉపయోగపడతాయి. అదేనండీ పసుపు కలిపిన పాలు. అయితే ఇవి తాగడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతే దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. పసుపు కలిపిన పాలు గ్యాస్, ఉబ్బరం, అతిసారం, వికారం, కడుపు నొప్పి, యాసిడ్ రిఫ్లక్స్‌కు కారణం కావచ్చు. కడుపునొప్పి లేదా జీర్ణ సమస్యలు ఉన్నవారు పసుపు కలిపిన పాలు తాగితే ఈ సమస్యలు మరింత తీవ్రమవుతాయి. పసుపు పాలు దద్దుర్లు, దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి అలెర్జీ ప్రతిచర్యలకు కారణం కావచ్చు. మీరు ఈ లక్షణాలు ఉండే పసుపు పాలు తాగడం మానేసి, వైద్యుడిని సంప్రదించడం మంచిది. పసుపు పిత్తాశయ రాళ్ల సమస్యలను తీవ్రతరం చేస్తుంది. పిత్తాశయ రాళ్లు ఉన్నవారికి సమస్యలను కలిగిస్తుంది. కాలేయ సమస్యలు ఉన్నవారికి పసుపు పాలు దానిని మరింత తీవ్రతరం చేస్తాయి. గర్భిణీ, పాలిచ్చే స్త్రీలు పసుపు సప్లిమెంట్లకు దూరంగా ఉండాలి. ఎందుకంటే అవి గర్భాశయ సంకోచాలను ప్రేరేపిస్తాయి. 450 mg లేదా అంతకంటే ఎక్కువ మోతాదులో ఉన్న కర్కుమిన్ తీసుకుంటే కొందరిలో తలనొప్పి, మైకం లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి పసుపు ఆరోగ్యానికి మంచిదే. అయితే దీనిని తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అలాగే పైన చెప్పిన సమస్యలున్నవారు అసలు పసుపు తీసుకోకపోవడమే మంచిది.

## ఖర్జూరం ఆరోగ్యానికి మంచిదే..



ఖర్జూరాలను పరిమితి కంటే ఎక్కువగా తినడం వల్ల చాలా మంది సల్ఫైడ్‌లను కలిగి ఉంటారు.. ఇది చాలా మందికి కళ్ళు దురద, చర్మంపై దురద వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.. ఖర్జూరాలు రుచికరమైన.. ఆరోగ్యానికి మేలు చేసే పండు అయినప్పటికీ.. కొంతమంది ఆరోగ్యానికి మంచిది కాదని పేర్కొంటున్నారు. ఖర్జూరం చాలా పోషకమైన పండు. ఖర్జూరం చాలా రుచిగా ఉండటంతోపాటు.. శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.. ఖర్జూరం తినడం వల్ల శరీరానికి కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా లభిస్తాయి.. కేలరీలు, ఫైబర్, విటమిన్ B6, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం కూడా పుష్కలంగా లభిస్తుంది. అయితే.. ఖర్జూరంలో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ, దీనిని తినడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. దీని కారణంగా ప్రతి ఒక్కరూ వాటిని తినలేరు. కొంతమంది ఖర్జూరాలను అధికంగా తీసుకుంటే.. అది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఖర్జూరాలను పరిమితి కంటే ఎక్కువగా తినడం వల్ల చాలా మంది సల్ఫైడ్‌లను కలిగి ఉంటుంది.. ఇది చాలా మందికి కళ్ళు దురద, చర్మంపై దురద వంటి సమస్యలను కలిగిస్తుంది. టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఖర్జూరాలు గొప్ప డెజర్ట్ ఎంపిక.. కానీ మీరు వాటిని ఎక్కువగా తింటే.. మీరు హైపోగ్లైసీమియా వంటి వాటి బారిన పడొచ్చు.. అందుకే వీటిని పరిమిత పరిమాణంలో తినడం మంచి ఎంపిక.. ఖర్జూరంలో మంచి మొత్తంలో కేలరీలు ఉంటాయి.. మీరు వాటిని బరువు తగ్గడానికి తినాలనుకుంటే, అవి అంత ప్రభావవంతంగా ఉండవు. కాబట్టి వీటికి బదులుగా ఇతర పండ్లు తినండి.. ఖర్జూరం పరిమితికి మించి తినడం వల్ల అలర్జీ వస్తుంది. చాలా మంది కళ్ళు దురద, ఎర్రటి కళ్ళు, దురద వంటి సమస్యలను ఎదుర్కొంటారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## టేస్టీ అండ్ హెల్దీ పన్నీర్ నగేట్స్.. ఏ టైమ్‌లో అయినా అదిరిపోతాయి.



పన్నీర్‌తో కూడా ఎన్నో రకాల వెరైటీ స్నాక్స్ తాయరు చేసుకోవచ్చు. పన్నీర్ తినడం ఆరోగ్యానికి కూడా మంచిది. పెళ్లిళ్లు, ఫంక్షన్స్‌లో ఇప్పుడు నగేట్స్‌ని ఎక్కువగా స్నాక్‌లా పెడుతున్నారు. పన్నీర్‌తో కూడా ఈ రెసిపీ తయారు చేసుకోవచ్చు. ఇది చాలా టేస్టీగా ఉంటుంది. పైగా ఆరోగ్యానికి మంచిది. ప్రస్తుత కాలంలో స్నాక్స్ అనేవి చాలా పాపులర్ అవుతున్నాయి. ఎక్కువగా పిల్లలు కూడా స్నాక్స్ తినేందుకే ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. పన్నీర్‌తో కూడా ఎన్నో రకాల వెరైటీ స్నాక్స్ తాయరు చేసుకోవచ్చు. పన్నీర్ తినడం ఆరోగ్యానికి కూడా మంచిది. పెళ్లిళ్లు, ఫంక్షన్స్‌లో ఇప్పుడు నగేట్స్‌ని ఎక్కువగా స్నాక్‌లా పెడుతున్నారు. పన్నీర్‌తో కూడా ఈ రెసిపీ తయారు చేసుకోవచ్చు. ఇది చాలా టేస్టీగా ఉంటుంది. పైగా ఆరోగ్యానికి మంచిది. పన్నీర్‌తో మరి ఈ నగేట్స్ ఎలా తయారు చేస్తారు? ఈ నగేట్స్ తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూసేయండి.పన్నీర్ నగేట్స్‌కి కావాల్సిన పదార్థాలు: పన్నీర్, బ్రెడ్ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం, ఉప్పు, మొక్కజొన్న పిండి, మైదా పిండి, నిమ్మకాయ రసం, ఆయిల్, కొత్తిమీర తురుము.పన్నీర్ నగేట్స్ తయారీ విధానం: ఈ స్నాక్ రెసిపీని చాలా సింపుల్‌గా, ఫాస్ట్‌గా తయారు చేసుకోవచ్చు. ముందుగా పన్నీర్‌ని మీకు నచ్చిన షేపులో కట్ చేసుకోండి. ఇప్పుడు వీటికి కోటింగ్ ఇవ్వాలి. ఖాళీగా ఉండే బౌల్ తీసుకుని అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం, ఉప్పు, మొక్కజొన్న పిండి, మైదా పిండి, నిమ్మకాయ రసం, కొత్తిమీర తురుము వేసి అన్నీ మిక్స్ చేసుకోవాలి. ఇలా ఓ గంట పాటు మ్యారినేట్ చేసుకోవాలి. ఫ్రిజ్‌లో పెట్టుకుంటే ముక్కలకు కోటింగ్ బాగా పడుతుంది. ఆ తర్వాత స్టవ్ మీద డీప్ ఫ్రైకి సరిపడా ఆయిల్ పెట్టుకోవాలి. ఆయిల్ వెడెక్కిన తర్వాత మ్యారినేట్ చేసుకున్న పన్నీర్ ముక్కలను.. బ్రెడ్ క్రంబ్స్‌లో దొర్లించి.. ఆయిల్‌లో వేసి అన్ని వైపులా ఎర్రగా వేయించి తీసుకోవాలి. అంతే ఎంతో రుచిగా ఉండే పన్నీర్ నగేట్స్ సిద్ధం. వీటిని టమాటా సాస్ లేదా మయోనీస్‌తో తింటే మరింత రుచిగా ఉంటాయి. ఇవి పిల్లలకు బాగా నచ్చుతాయి. పెద్దలు అయితే లొట్టలేసుకుంటూ తింటారు. మళ్లీ మళ్లీ చేయమని అడుగుతారు.

## షుగర్ కంట్రోల్ కావాలంటే!



షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవాలంటే ఖచ్చితంగా ఆహారాన్ని తక్కువగా తీసుకోవాలి. సిట్రిక్ యాసిడ్ ఉండే ఫుడ్స్ తీసుకుంటే డయాబెటీస్ కంట్రోల్‌లో ఉంటుంది. ఇప్పుడు చెప్పే ఈ డ్రింక్ తాగడం వల్ల మధుమేహం కంట్రోల్ అవుతుంది. ఉదయం, సాయంత్రం ఓ గ్లాస్ తాగితే చాలు.. ఈ మధ్య కాలంలో అందరూ బాధ పడే సమస్యల్లో షుగర్ వ్యాధి కూడా ఒకటి. ఇండియా మరింతగా డయాబెటీస్ విజృంభిస్తోంది. వయసుతో సంబంధం లేకుండా అందరూ షుగర్ వ్యాధి బారిన పడుతున్నారు. మధుమేహం ఒక్కసారి వచ్చిందంటే జీవితాంతం బాధ పడుతూ ఉండాలి. దీనికి ఇంకా సరైన మెడిసిన్ లేదు కాబట్టి..ఆహారంతోనే కంట్రోల్ చేసుకుంటూ ఉండాలి. ఒక్కసారి పట్టించుకోకపోయినా సరే షుగర్ లెవల్స్ అమాంతంగా పెరిగిపోతాయి. షుగర్ వ్యాధి రావడానికి ముఖ్య కారణం ఆహారపు అలవాట్లే. కాబట్టి ముందు నుంచే తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గించడంలో చియా సీడ్స్ ఎంతగానో హెల్ప్ చేస్తాయి. అలాగే నిమ్మరసం కూడా డయాబెటీస్‌ని తగ్గిస్తుంది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.ఇవి షుగర్ లెవల్స్ తగ్గించడంలో ఎంతగానో హెల్ప్ చేస్తాయి. నిమ్మరసంలో చియా సీడ్స్, తేనె కలిపి ఉదయాన్నే తాగితే రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గించడంలో సహాయ పడుతుంది.ఇవి శరీరంలో జీవక్రియ రేటును పెంచుతాయి. ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. కాబట్టి తక్కువగా తింటారు. దీంతో షుగర్ లెవల్స్ అనేవి ఎక్కువగా పెరగవు. ఈ డ్రింక్ ఉదయం, సాయంత్రం ఓ గ్లాస్ తాగితే చాలా మంచిది.

## చర్మసమస్యలకు మల్లెపువ్వు పరిష్కారం

సుగంధాలు వెదజల్లే మల్లె పువ్వులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. మల్లె పూలు చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఆయుర్వేదంలో మల్లెపూవు, ఆకుల రసాన్ని ఔషధంగా ఉపయోగిస్తారు. ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో సహాయపడుతుంది. జాస్మిన్ ఫ్లవర్ టీ తీసుకోవడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. మెరిసే చర్మం, నల్లటి ఒత్తైన కురులతో అందంగా కనిపించాలని అందరూ కోరుకుంటారు. అందాన్ని పెంచుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు.

అందం కోసం ఎంతో ఖర్చు చేసి సౌందర్య ఉత్పత్తులు వాడుతుంటారు. చర్మ సౌందర్యాన్ని పెంచుకోవడం కోసం బ్యూటీపార్లర్లను ఆశ్రయిస్తారు.. ఏవేవో ప్యాక్‌లు ట్రై చేస్తూ ఉంటారు. అయితే, మన గార్డెన్‌లో ఈజీగా దొరికే పూలు మన అందాన్ని రెట్టింపు చేస్తాయని మీకు తెలుసా..? మీ అందాన్ని పెంచడానికి ఖరీదైన క్రీముల కంటే.. మన పెరట్లో పూసే మల్లెపూలు ఎంతో మేలు చేస్తాయని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.మన చుట్టూ ఎన్నో రకాల పూలు ఉన్నాయి. ఈ పువ్వులలో కొన్ని మన చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఈ పువ్వులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది కొన్ని ఆరోగ్య, చర్మ సంబంధిత సమస్యలను నయం చేస్తుంది. అందులో మల్లెపువ్వు ఒకటి. సుగంధాలు వెదజల్లే మల్లె పువ్వులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. మల్లె పూలు చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఆయుర్వేదంలో మల్లెపూవు, ఆకుల రసాన్ని ఔషధంగా ఉపయోగిస్తారు. ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో సహాయపడుతుంది. జాస్మిన్ ఫ్లవర్ టీ తీసుకోవడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు.

ముఖానికి తేమను అందించి మెరిపించే గుణాలు మల్లెలో అనేకం ఉన్నాయి. గుప్పెడు మల్లెలను పేస్టులా చేసి, అందులో చెంచా కొబ్బరినూనె కలిపి ముఖానికి ప్యాక్‌ల అప్లై చేసుకోవాలి. పావుగంట పాటు ముఖానికి మృదువుగా మర్దనా చేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. జాస్మిన్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి, మల్లెపూలతో తయారు చేసిన టీ తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈ పువ్వు రసం చర్మానికి మేలు చేస్తుంది. గాయాలపై మల్లెపూల ముద్దను రాస్తే త్వరగా అది మాయమవుతుంది.

# జాతీయం – అంతర్జాతీయం


## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ కార్మికుల దేశవ్యాప్త సమ్మె



ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ కార్మికుల దేశవ్యాప్త సమ్మె విజయవంతమైంది. ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఇఎఫ్ఐ) దేశవ్యాప్తంగా మంగళవారం మధ్యాహ్నం 'ఒక–గంట సీజ్ వర్క్'ని నిర్వహించింది. లక్షలాదిమంది విద్యుత్ ఉద్యోగులు, ఇంజినీర్లు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేసిన ఉద్యోగులకు ఇఇఎఫ్ఐ అభినందనలు తెలిపింది. పోరాడుతున్న చండీగఢ్, యుపి విద్యుత్ ఉద్యోగులకు సంఘీభావం, మద్దతు అందించడానికి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అండ్ ఇంజినీర్స్ నేషనల్ కో–ఆర్డినేషన్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమ్మె సందర్భంగా రాష్ట్ర రాజధానుల్లో భారీ ప్రదర్శనలు జరిగాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వినతిపత్రం సమర్పించారు. ఇఇఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి ప్రశాంత ఎన్ చౌదరి మాట్లాడుతూ.. ఈ సమ్మె చండీగఢ్, యుపి విద్యుత్ ఉద్యోగుల వీరోచిత ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటంపై మరింత బలాన్ని చేకూర్చింది. చండీగఢ్ అడ్మినిస్ట్రేషన్ పబ్లిక్ పవర్ యుటిలిటీని ఒక ప్రైవేట్ కంపెనీకి తక్కువ ధరకు బహుమతిగా ఇవ్వడానికి తహతహలాడుతోందని విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన పూర్వాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్ (పివివిఎన్ఎల్), దక్షిణాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్ (డివివిఎన్ఎల్)పై ఇలాంటి ప్రైవేటీకరణ దాడులు జరుగుతున్నాయని అన్నారు. వీటిని ప్రైవేట్‌కు అప్పగించాలని ప్రయత్నం జరుగుతోందన్నారు. భాగస్వామ్య పక్షాల వాదన వినడానికి బదులుగా, చండీగఢ్ అడ్మినిస్ట్రేషన్, యుపి ప్రభుత్వం ఎసెన్షియల్ సర్వీస్ మెయింటెనెన్స్ యాక్ట్ (ఎస్మా)ను అమలు చేశాయని విమర్శించారు. ఎటువంటి బహిరంగ ప్రదర్శనలు చేయకూడదని నిషేధాన్ని విధించాయని తెలిపారు. దీనిని వ్యతిరేకిస్తూ విద్యుత్ ఉద్యోగులు ధైర్యంగా నిలబడి విద్యుత్ రంగంలో జాతీయ స్థాయిలో ఒక గంట సీజ్ వర్క్ చేయాలని పిలుపులో భాగస్వామ్యం అయ్యారని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని విరమించుకోకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

## నిషేధించకుంటే ఎన్నికల బరిలో అవామీ లీగ్



ఢాకా : బహిష్కృత అధ్యక్షురాలు షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ ఎన్నికల బరిలో నిలిచే అవకాశం ఉందని బంగ్లాదేశ్ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) ఎఎంఎం నసీర్ ఉద్దీన్ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ లేదా ప్రభుత్వం నిషేధం విధించకుంటే పోటీలో ఉంటుందని అన్నారు. ఎన్నికల నిర్వహణపై అధికారులతో జరిగిన సమావేశంలో సిఇసి ఈ విషయాన్ని వెల్లడించినట్లు అధికారిక మీడియా మంగళవారం తెలిపింది. ఎన్నికల సంఘం పూర్తి స్వతంత్రతో నడుస్తుందని, ఎలాంటి బాహ్య ఒత్తిళ్లకు తలగ్గదని నసీర్ ఉద్దీన్ స్పష్టం చేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. వచ్చే ఆరు నెలల్లో ఓటర్ల జాబితాను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించారు. ఓటు హక్కు పొందేందుకు కనీస వయస్సును 17 సంవత్సరాలుగా నిర్ణయించాలన్న ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ చేసిన సూచనను బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ, మాజీ ప్రధాని ఖలీదా జియా పేర్కొన్నారు. ఈ సూచన ఎన్నికల సంఘంపై ఒత్తిడిని పెంచుతుందని, ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేయగలదని అన్నారు. 2025 చివరలో గాని 2026 ప్రథమార్థంలో గాని ఎన్నికలను నిర్వహించవచ్చని డిసెంబర్ 16న విక్టరీ డే ప్రసంగంలో ప్రధాన సలహాదారు యూనస్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితాను నవీకరించిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు.

## ప్యూర్టో రికోలో కుప్పకూలిన పవర్ గ్రిడ్..

### అంధకారంలో ప్రజలు

ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు జరుగుతున్న సమయంలో కరేబియన్ ద్వీపమైన ప్యూర్టో రికాలో చీకట్లు కమ్ముకున్నాయి. భారీ పవర్ గ్రిడ్ కుప్పకూలిందని ద్వీపదేశంలో విద్యుత్ పంపిణీని పర్యవేక్షిస్తున్న ప్రైవేట్ కంపెనీ లూమా ఎనర్జీ తెలిపింది. దీంతో దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. 1.3 మిలియన్లకు పైగా జనాభాకు విద్యుత్ లేదని, సుమారు 90 శాతం మందికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక మీడియా వెల్లడించింది. విద్యుత్‌ను పునరుద్ధరించడానికి రెండు రోజుల సమయం పట్టవచ్చని లూమా ఎనర్జీ తెలిపింది.

పరిస్థితులు అనుకూలంగానే ఉన్నాయని పేర్కొంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే ఈ సమస్య ఎదురైందని తెలిపింది. అయితే గ్రిడ్ కుప్పకూలడానికి గల కారణాలను అధికారులు వెల్లడించలేదు. 2017లో నాలుగో కేటగిరీ తుపాన్ అయిన మారియా హరికేన్‌తో పవర్‌గ్రిడ్ తీవ్రంగా ధ్వంసమైంది. మరోవైపు నిర్వహణ , పెట్టుబడులు లేకపోవడంతో వ్యవస్థ మరింత క్షీణించింది.

## మణిపూర్ ప్రజలకు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ క్షమాపణలు



ఇంఫాల్ : సుమారు రెండేళ్ల నుంచి హింసాకాండతో అల్లాడుతున్న మణిపూర్ ప్రజలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ క్షమాపణలు చెప్పారు. '2024 ఏడాది మొత్తం దురదృష్టకరం. గత ఏడాది మే 3 నుంచి ఇప్పటి వరకూ జరుగుతున్న దానికి రాష్ట్ర ప్రజలకు నేను క్షమాపణాలు చెబుతున్నాను' అని మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి తెలిపారు. 'అనేక మంది నిరాశ్రయులయ్యారు. నేను చాలా బాధపడుతున్నాను. రాష్ట్ర ప్రజలకు నేను క్షమాపణలు చెబుతున్నాను' అని బీరేన్ సింగ్ అన్నారు. కొన్ని నెలల నుంచి పరిస్థితి మెరుగుపడుతందని, 2025లో సాధారణ పరిస్థితులు నెలకుంటాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఇప్పటి వరకూ దాదాపు 200 మంది మరణించారు. దాదాపు 12,247 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. 625 మంది నిందితులను అరెస్టు చేశాం. పేలుడు పదార్థాలతో సహా సుమారు 5,600 తుపాకీలు, ఆయుధాలు, 35 వేల మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నాం' అని ముఖ్యమంత్రి తెలిపారు. తగినంత భద్రతా సిబ్బందిని, నిర్వాసితులకు సహాయం చేయడానికి, వారికి కొత్త ఇళ్లు నిర్మించడానికి తగినన్ని నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. 2023 మే నుంచి మణిపూర్‌లో హింసాకాండ ప్రారంభమయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ మణిపూర్ ప్రభుత్వం కానీ.. కేంద్రం ప్రభుత్వం కానీ వీటిని నివారించలేకపోయింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇక్కడ కనీసం పర్యటన కూడా చేయలేదు. ఇలాంటి నేపథ్యంలో ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పడంపై ప్రజలు పెదవివిరుస్తున్నారు. ముందు కనీసం కొత్త ఏడాదిలోనైనా హింసాకాండకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

## మరణశిక్షను రద్దు చేసిన జింబాబ్వే



జింబాబ్వే: జింబాబ్వే మరణశిక్షను రద్దు చేసింది. దాదాపు రెండు దశాబ్దాల క్రితం చివరిసారిగా ఈ శిక్షను అమలు చేసిన దేశంలో ఈ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. 1960వ దశకంలో జరిగిన స్వాతంత్ర్య యుద్ధంలో ఒకప్పుడు మరణశిక్షను ఎదుర్కొన్న అధ్యక్షుడు ఎమ్మెర్సన్ మ్నంగాగ్వా పార్లమెంటు ఆమోదించిన బిల్లుకు ఆమోదముద్ర వేశారు. జింబాబ్వేలో ఇప్పటికే దాదాపు 60 మంది ఖైదీలు మరణశిక్షలో ఉన్నారు. ఈ కొత్త చట్టం వారిని విడిచిపెట్టింది. దేశం చివరిసారిగా 2005లో ఒకరిని ఉరితీసింది. ఈ చట్టాన్ని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆ దేశంలోని బానిసత్వ విముక్తికి ఆశాదీపంగా అభివర్ణించింది. కెన్యా, లైబీరియా మరియు ఘనా వంటి ఇతర ఆఫ్రికన్ దేశాలు ఇటీవల మరణశిక్షను రద్దు చేయడానికి "సానుకూల చర్యలు" తీసుకున్నాయి. అయితే ఇంకా చట్టం చేయలేదని మానవ హక్కుల సంఘం పేర్కొంది. మరణశిక్షకు వ్యతిరేకంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకారం, ప్రపంచంలోని మూడు వంతుల దేశాలు ఉరిశిక్షను ఉపయోగిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 113 దేశాల్లో 24 ఆఫ్రికన్ దేశాలు మరణశిక్షను పూర్తిగా రద్దు చేశాయని పేర్కొంది. 2023లో ప్రపంచవ్యాప్తంగా నమోదు చేసిన ఉరిశిక్షలు 1,153 అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. ఇది అంతకుముందు సంవత్సరం(883) కంటే పెరిగాయని తెలిపింది. అయినప్పటికీ ఉరిశిక్షలను అమలు చేసిన దేశాలు 20 నుండి 16కి తగ్గాయని పేర్కొంది. 2023లో అమ్నెస్టీ నమోదు చేసిన మొత్తం మరణశిక్షల్లో దాదాపు 90 శాతం ఇరాన్, సౌదీ అరేబియాలో ఉన్నాయని, ఆ తర్వాత సోమాలియా మరియు అమెరికా ఉన్నాయని పేర్కొంది.

## యెమెన్‌లో కేరళ నర్సుకు మరణశిక్ష వివాదం..

న్యూఢిల్లీ : కేరళ నర్సు నిమిషా ప్రియపై 2017లో నమోదైన హత్యకేసులో ఆమెకు విధించిన మరణశిక్ష విషయమై తాజాగా భారత ప్రభుత్వం స్పందించింది. ఈ హత్య కేసు విషయంలో ఆమెకు అన్నివిధాలా సాయం చేస్తామని వెల్లడించింది. ః నిమిషా ప్రియకు యెమెన్‌లో మరణశిక్ష విధించిన సంగతి మాకు తెలుసు. ఆమె కుటుంబ సభ్యులు పడే ఆవేదన మేము అర్థం చేసుకోగలం. ఈ కేసులో ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందిస్తుందిః అని భారత విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మంగళవారం తెలిపారు. కేరళలోని పాలక్కాడ్‌కు చెందిన నర్సు నిమిషా ప్రియ గత కొన్నేళ్లుగా యెమెన్‌లో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో యెమెన్ జాతీయుడు తలాల్ అబ్దో మహదీ, నిమిషా ప్రియ పాస్‌పోర్టును స్వాధీనం చేసుకున్నారు. ఆమె తన పాస్‌పోర్టును తిరిగి తీసుకునేందుకు మహదీకి మత్తుమందును ఇంజెక్ట్ చేసింది. స్పృహ కోల్పోయిన తర్వాత తన పాస్‌పోర్టు తీసుకోవాలనుకుంది. అయితే మత్తుమందు ఓవర్‌డోస్ కావడం వల్ల మహదీ చనిపోయాడు. ఆ మత్తుమందు వల్లే మహదీ చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. 2017లో జరిగిన ఈ ఘటనకు సంబంధించి 2018లో నిమిషాకు యెమెన్ కోర్టు మరణశిక్ష విధించింది. అయితే ఈ శిక్షపై ఆమె 2023లో యెమెన్ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా, ఆ అప్పీల్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. కాగా, తాజాగా ఈ కేసులో నిమిషా ప్రియకు యెమెన్ కోర్టు విధించిన మరణశిక్షకు అధ్యక్షుడు ఆమోదం తెలిపారు. అయితే హత్యకు గురైన మహది కుటుంబ సభ్యులు అమెకు క్షమాభిక్ష పెడితే ఆమె మరణశిక్ష నుంచి బయటపడే అవకాశం ఉంది. ఈ కేసు నుంచి తన కుమార్తెను రక్షించుకోవడం కోసం నిమిషా తల్లి కుమారి తీవ్రంగా పోరాడుతున్నారు. ఆమె సంవత్సరం క్రితమే యెమెన్‌కు వెళ్లారు. మహదీ కుటుంబ సభ్యులకు పరిహారంగా డబ్బును ఇచ్చేందుకు వారితో చర్చలు జరుపుతున్నారు. ఒకవేళ మహదీ కుటుంబ సభ్యులు ఆ పరిహారాన్ని అంగీకరిస్తే నిమిషా ప్రియకు మరణ శిక్ష తప్పే అవకాశం వుంది. నిమిషాకు వివాహమై ఎనిమిదేళ్ల పాప ఉంది. 2011లో ఆమె కుటుంబంతో సహా యెమెన్‌కు వెళ్లింది.

## గుజరాత్ స్టీల్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం



సూరత్: గుజరాత్‌లోని సూరత్‌లోని హజీరా పారిశ్రామిక ప్రాంతంలోని స్టీల్ ప్లాంట్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు కార్మికులు మృతి చెందగా, మరొకరు గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌లో ఈ ఘటన జరిగిందని సూరత్ పోలీస్ కమిషనర్ అనుపమ్ సింగ్ గెహ్లాట్ తెలిపారు. బొగ్గును దహనం చేయడంతో ప్లాంట్‌లోని ఒక భాగంలో మంటలు అకస్మాత్తుగా వ్యాపించాయని పేర్కొన్నారు. దీంతో ఆ సమయంలో లిఫ్ట్‌లో ఉన్న నలుగురు కార్మికులు మరణించారని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులతో పాటు ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్‌తో తదుపరి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. హజీరా పోలీస్ స్టేషన్‌కు చెందిన అధికారి ఒకరు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రమాదవశాత్తు మరణ నివేదికను నమోదు చేయలేదని తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన నలుగురిలో ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు అధికారి తెలిపారు. పరికరాల వైఫల్యం కారణంగా కోరెక్స్ ప్లాంట్‌లో ఈ సంఘటన జరిగిందని కంపెనీ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## 5శాతం వృద్ధిరేటు లక్ష్యం

### చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపు



బీజింగ్ : కొత్త సంవత్సరంలో మరింత క్రియాశీలమైన సూక్ష్మ ఆర్థిక విధానాలను చైనా అమలు చేయాలని అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. కొత్త ఏడాదిని పురస్కరించుకుని ఉన్నత రాజకీయ సలహా మండలినుద్దేశించి ఆయన ప్రసంగించారు. రియల్ ఎస్టేట్ మార్కెట్ సంక్షోభం వల్ల తలెత్తిన ఆర్థిక మాంద్యం నుండి బయటపడేందుకు దేశం ఈ ఏడాది చాలా పోరాటం చేయాల్సి వచ్చిందని ఆయన గుర్తు చేసుకున్నారు. అలాగే బలహీనంగా వున్న వినిమయం, పెరుగుతున్న ప్రభుత్వ రుణ భారం కూడా పెను ముప్పుగా తయారయ్యాయన్నారు. ఆర్థిక వృద్ధిని పెంచడమే లక్ష్యంగా ఇటీవలి మాసాల్లో ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుందన్నారు. వడ్డీరేట్లలో కోత, ఇళ్ళ కొనుగోలుపై ఆంక్షలను రద్దు చేయడం, స్థానిక ప్రభుత్వాలపై రుణా భారాన్ని సడలించడం వంటి చర్యలు అమలు చేసిందన్నారు. ఈ ఏడాది 5శాతం జాతీయ వృద్ధి రేటును సాధించగలమన్న విశ్వాసాన్ని అధికారులు వ్యక్తం చేశారు. ఈ ఏడాది 4,8శాతం , వచ్చే ఏడాది 4.5శాతం మేర చైనా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) అంచనా వేసింది.

## సనాతన ధర్మానికి, వర్ణాశ్రమ ధర్మానికి తేడా లేదు



తిరువనంతపురం : సనాతన ధర్మానికి, వర్ణాశ్రమ ధర్మానికి తేడాలేదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం గొప్పదని ప్రచారం చేస్తున్న వాళ్లనుద్దేశించి మంగళవారం ఈ వ్యాఖ్యలు చేశారు. 92వ శివగిరి యాత్రను ప్రారంభించిన సందర్భంగా విజయన్ మాట్లాడుతూ, శ్రీ నారాయణగురు కేరళలో సంస్కరణ వాద ఉద్యమంలో అగ్రగామిగా నిలిచారని, ఆయన మార్గం సనాతన ధర్మం కాదని స్పష్టం చేశారు. వర్ణాశ్రమ ధర్మాన్ని (చాతుర్వర్ణ వ్యవస్థను) నారాయణగురు ప్రశ్నించారని, ధిక్కరించారని గుర్తు చేశారు. కుల, మత వివక్ష లేని మానవత్వమే నారాయణగురు సందేశమని చెప్పారు. నారాయణ గురును సనాతన ధర్మ ప్రతిపాదకుడిగా చూపించడానికి జరుగుతున్న వ్యవస్థీకృత యత్నాలను విజయన్ తీవ్రంగా ఖండించారు. నారాయణగురును సనాతన ధర్మ చట్రంలో ఉంచడం ఆయనకు అవమానమని అన్నారు. ఒకే కులం, ఒకే మతం, ఒకే దేవుడు అని ప్రచారం చేసిన నారాయణ గురు సనాతన ప్రతిపాదకుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. లోకా సమస్తా సుఖినోభవంతు అంటూ ఆవు, బ్రాహ్మణుడు సంతోషంగా ఉంటే ప్రపంచమంతా సంతోషంగా ఉంటుందనే అర్థంలో వాడారని అన్నారు. ప్రస్తుతం దేశంలో గోవు, బ్రాహ్మణ వాద హిందుత్వంతో గ్రామీణ భారతంలో దళితులు, మైనార్టీలు హింసకు గురవుతున్నారని విజయన్ విమర్శించారు. సనాతన ధర్మం ఏకస్వామ్యాన్ని, బ్రాహ్మణ పెత్తందారుల అణచివేత చర్యలను, ఆధిపత్యాన్ని చాటిందని చెప్పారు.

## విద్యార్థులపై లాఠీఛార్జికి వ్యతిరేకంగా కాంగ్రెస్,

### వామపక్షాల భారీ ర్యాలీ



పాట్నా : బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బిపిఎస్‌సి) అభ్యర్థులపై లాఠీఛార్జీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ అభ్యర్థులకు మద్దతుగా మంగళవారం పాట్నాలో కాంగ్రెస్, వామపక్షాలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాయి. ఈ ర్యాలీలో కాంగ్రెస్, వామపక్షాల ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు. పాట్నాలోని వివిధ ప్రాంతాల నుంచి రాజ్‌భవన్‌కు ఈ ప్రదర్శనను నిర్వహించడానికి ప్రయత్నించారు. ప్రదర్శనకు కాంగ్రెస్ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ ఖాన్, సిపిఐ (మార్క్సిస్ట్–లెనినిస్ట్) లెజిస్లేటివ్ పార్టీ నాయకులు మెహబూబ్ ఆలం నాయకత్వం వహించారు. రాజ్‌భవన్‌కు వెళ్లే మార్గంలో బారికేడ్లను అడ్డుపెట్టి ప్రదర్శనను నిరోధించడానికి పోలీసులు ప్రయత్నించారు. దీంతో పోలీసులు, నాయకుల మధ్య వాగ్వాదం ప్రారంభమైంది. ఈ క్రమంలో సిపిఐ (ఎంఎల్) ఎంపి అర సుదామ ప్రసాద్ కిందపడిపోవడంతో కాలికి గాయమైంది. చివరికి గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాబర్ట్ ఎల్ చోంగ్తును కలుసుకోవడానికి పోలీసులు అనుమతించారు. బీహార్‌కు నూతన గవర్నర్‌గా నియమితులైన మహ్మద్ ఆరిఫ్ ఖాన్ ఇంకా ప్రమాణస్వీకారం చేయకపోవడంతో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి నాయకులు మెమొరాండం సమర్పించారు. గవర్నర్‌కు అందజేస్తానని సెక్రటరీ హామీ ఇచ్చారు. లీకైన పరీక్షను మళ్లీ నిర్వహించాలని, విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలని మెమోరాండంలో కోరారు. ఈ నెల 13న నిర్వహించిన బిపిఎస్‌సి పరీక్షా పేపర్ లీకైందని, పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసులు ఆదివారం లాఠీఛార్జి చేయడంతోపాటు, నీటి ఫిరంగులు ప్రయోగించిన సంగతి తెలిసిందే.


## దక్షిణ కొరియా అధ్యక్షుడిపై అరెస్టు వారెంట్లు

సియోల్ : దక్షిణ కొరియాలో సైనిక పాలన విధించి పార్లమెంటుచే అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అరెస్టుకు ఆ దేశ అత్యున్నత న్యాయస్థానం మంగళవారం వారెంట్లు జారీ చేసింది. ఆయన నివాసంలో, కార్యాలయంలో సోదాలు చేపట్టేందుకు కూడా కోర్టు అనుమతించింది. మార్షల్ లా విధించడం తిరుగుబాటు కిందకు వస్తుందా రాదా అనే అంశంపై విచారణ జరుపుతున్నట్లు దేశ అవినీతి నిరోధక సంస్థ తెలిపింది. అయితే యూన్‌ను లాంఛనంగా పదవి నుండి తొలగించనిదే అదుపులోకి తీసుకోవడం గానీ లేదా సోదాలు నిర్వహించడం గానీ చేపట్టడానికి అవకాశాలు లేవని నిపుణులు భావిస్తున్నారు. సెంట్రల్ సియోల్‌లోని అధ్యక్ష కార్యాలయం, యూన్ నివాసంలో తనిఖీలు చేపట్టడంపై సియోల్ వెస్ట్రన్ డిస్ట్రిక్ట్ కోర్టు వారంట్లు జారీ చేసింది. దక్షిణ కొరియా చట్టం ప్రకారం, తిరుగుబాటు నేత దోషిగా తేలినట్లైతే మరణ శిక్ష లేదా యావజ్జీవం పడే అవకాశం వుంది. కానీ యూన్ అధ్యక్షుడైనందున ఆయనకు క్రిమినల్ ప్రాసిక్యూషన్ నుండి రక్షణ వుంది. అయితే ఈ రక్షణ తిరుగుబాటు లేదా దేశద్రోహం ఆరోపణలకు వర్తించదు. ఈ నెల 14న అభిశంసనకు అనుకూలంగా పార్లమెంట్ ఓటు వేసినప్పటి నుండి యూన్‌కు గల అధికారాలను రద్దు చేశారు. కాగా తన చర్య చట్టబద్ధమైన పాలనా చర్యేనని యూన్ వాదిస్తున్నారు. ప్రధాన లిబరల్ అపోజిషన్ డెమోక్రటిక్ పార్టీని హెచ్చరించడం కోసమే ఈ చర్య తీసుకున్నానని చెబుతున్నారు.




# రామ్ చరణ్ ‘గేమ్ ఛేంజర్’ ట్రైలర్ టైం ఫిక్స్

రామ్ చరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయంరానే వచ్చేసింది. గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ట్రైలర్‌ను న్యూ ఇయర్ కానుకగా జనవరి 02 సాయంత్రం 5.04 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా న్యూ ఇయర్ విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జె సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. సూపర్ రెస్పాన్స్‌తో దూసుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రైలర్ కోసం వెయిట్ చేస్తున్నారు అభిమానులు.



# ఎట్టకేలకు పట్టాలెక్కుతున్న రాజమౌళి- మహేశ్ ప్రాజెక్ట్.!

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. %బాూవీదీ%29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఈ సినిమా గురించి ఇప్పటికే హింట్ ఇచ్చాడు. దీంతో మూవీ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాను




## పవన్ ఫ్యాన్స్‌కు న్యూ ఇయర్ గిఫ్ట్..

# ‘హరిహర వీరమల్లు’ నుంచి ఫస్ట్ సింగిల్ ‘మాట వినాలి’

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇందులో భాగంగానే నూతన సంవత్సరం కానుకగా హరిహర వీరమల్లు నుండి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్‌ను వెల్లడించారు. ఈ మూవీలో పవన్ కళ్యాణ్ పాడిన ఫస్ట్ సింగిల్ ‘మాట వినాలి’ అనే పాటను జనవరి 06న ఉదయం 9 గంటల 6 నిమిషాలకి విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ ‘హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్’ పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# విడుదల తేదీ ప్రకటించిన సుకుమార్ కుమార్తె అవార్డు విన్నింగ్ మూవీ.!

టాలీవుడ్ స్టార్ దర్శకుడు సుకుమార్, శ్రీమతి తబితా సుకుమార్ దంపతుల కుమార్తె సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు ఈ సినిమా ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో పాటు గోపీ టాకీస్ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మించాయి. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, శేష సింధు రావులు నిర్మాతలు. పద్మావతి మల్లాది దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి తబితా సుకుమార్ సమర్పకురాలిగా వ్యవహరించారు. పర్యావరణ పరిరక్షణ ముఖ్య ఉద్దేశంగా తెరకెక్కిన ఈ సందేశాత్మక చిత్రంలో నటనకు గాను దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, దాదా సాహెబ్ ఫాల్కే, ఇండియన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ తొలి సినిమా బాలనటిగా సుకృతి వేణి బండ్రెడ్డి అవార్డు అందుకుంది. ఇవే కాకుండా.. 11వ నోయిడా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ చిత్రంగా, న్యూఢిల్లీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జ్యూరి బెస్ట్ ఫిలింగా, ఉత్త ప్రాంతీయ చిత్రంగా అవార్డులు అందుకోగా, జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ల్ తో పాటు 8వ ఇండియన్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ జ్యూరీ ఫిలింగా గాంధీ తాత చెట్టు అవార్డులు అందుకోవడం విశేషం. ఇవి కాకుండా పలు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ నుండి ఈ చిత్రానికి ఆహ్వానాలు అందుతున్నాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secun drabad, Cell.no: 099592 36324, 9912824332